## రాష్ట్రం ఏర్పడ్డాక మత్స్యకారులకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు



16లో.. ఎర్రబెల్లి దయాకర్‌రావు




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 9, జూన్, 2023 16 పేజీలు




# అమ్మో అనకొండ

## కబ్జాదారులకు వరంగా అకినేపల్లి మల్లారం భూములు

- తహసీల్దార్‌కు ఫలహారంలా ప్రభుత్వ భూములు
- ఏజెన్సీలో ఎడాపెడా అక్రమ పట్టాలు
- కాస్టీ కామ్రేడ్‌తో కలిసి భారీ అక్రమాలు
- భూ ఆక్రమణలపై గిరిజన సంఘాల కన్నెర్ర

**ములుగు జిల్లా క్రైం, ప్రభాతవార్త :** ప్రభుత్వ భూములను మాయం చేయడంలో ఆ తహసీల్దార్ పాత్ర అనకొండను తలపిస్తోంది. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా మంగపేట మండలంలో ప్రభుత్వ భూముల పందారానికి అడ్డూ అదుపు లేకుండా పోయింది. ఈ అనకొండ ఆకలికి  ఓ కాస్టీ కామ్రేడ్ కూడా తోడవడంతో సర్కార్ భూములకు లెక్కే లేకుండా పోయింది. 1/70 చట్టానికి తూట్లు పొడుస్తూ 52/54 సర్వే నెంబర్లలో భారీ భూ ఆక్రమణలకు తెరలేపిన సదరు అధికారిపై ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం సర్కారు ఉదాసీన వైఖరికి నిలువెత్తు నిదర్శనమవుతోంది.

## నకిలీ విత్తనాల ముఠాలు అరెస్ట్




### రూ.రెండు కోట్ల విలువైన నకిలీ విత్తనాలు స్వాధీనం

**వరంగల్ క్రైం, జూన్ 08, ప్రభాతవార్త:** వరంగల్ జిల్లా కేంద్రంగా నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడుతున్న రెండు ముఠాలకు చెందిన పదిహేను మంది నిందుతులను టాస్క్ ఫోర్స్ మడికొండ, ఏనుమాముల పోలీసులు వ్యవసాయ విభాగం అధికారులతో సంయుక్తంగా అరెస్ట్ చేయగా మరో ముగ్గురు నిందుతులు పరారీలో ఉన్నారు. వీరి నుండి రెండు కోట్ల పదకొండు లక్షల విలువగల నకిలీ వితనాలు, ఏడు టన్నుల విడి విత్తనాలు 9వేల 756 నకిలీ విత్తనాల ప్యాకెట్లు ఒక డిసిఎం ఒక కారు 21 లక్షల నగదు నకిలీ విత్తనాల తయారీ కొరకు అవసరమయ్యే సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.




# అమ్మో అనకొండ



(మొదటి పేజీ తరువాయి..)

"పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎకసెక్కాలాడిందట" అనే సామెత మంగపేట మండలంలో డిజిటలైజేషన్‌లో విధులు నిర్వర్తించిన ఆనాటి తహసిల్దార్ "అంటి"కి సరిగ్గా సూటవుతుంది. భూ ప్రక్షాళనలో అకినేపల్లి మల్లారం రెవెన్యూ గ్రామంలో 1/70 చట్టానికి తూట్లు పొడుస్తూ కొన్ని వందల ఎకరాల ప్రభుత్వ భూమిని అవినీతి "అంటి"కి అక్రమ పట్టాలకు ఆధ్యుడయ్యాడని పలు ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా డిజిటలైజేషన్ తెచ్చింది. కొంతమంది అవినీతి అంటి తహసిల్దార్‌లు తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చుతున్నారు. కొన్ని వందల ఎకరాల ప్రభుత్వ భూమిని గిరిజనేతర భూ స్వాములకు కట్టబెట్టి భూ బకాసురులు ఇచ్చిన అవినీతి ముడుపులు పదుల సంఖ్యలో యూరియా సంచుల్లో మోసుకుపోయినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూమిలో అక్రమంగా 1980 నుండి గిరిజనేతరుడైన మహబూబ్‌ఖాన్ ఉంటే .. ఆనాటి అవినీతి తహసిల్దార్ ఎటువంటి రికార్డు లేకుండా మరో స్థానికేతర గిరిజనేతరాలు అయిన సూడి అనితమ్మకు కట్టబెట్టినట్టు రెవెన్యూ రికార్డులలో స్పష్టంగా కనబడుతుంది. స్థానికేతరురాలైన వారికి ఎటువంటి హక్కు లేకుండా ప్రభుత్వ భూమిని ఎర్రజెండా పార్టీ నేత భార్య అనువంశీకంగా పొందడం 1/70 చట్టానికి తూట్లు పొడిచే విధంగా ఉంటూ ఈ అంశంలో బాధ్యతయుతంగా గిరిజన చట్టాలను పరిరక్షిస్తూ అక్రమ పట్టా వ్యవహారాన్ని నిలువరించ చేయాల్సిన అధికారులే నిబంధనలకు నీళ్ళు వదిలి విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారు. అక్రమ పట్టాలు చేయడంలో ఆంటికి మించిన అవినీతి ఘనుడు లేడనే వాదన తహసిల్దార్ వర్గంలో చక్కర్లు కొడుతుంది. ప్రభుత్వ భూములకు పరిరక్షణ కరువై గిరిజనేతర నేత కబంధ హస్తాల్లో చిక్కుకున్న సర్వే నెంబర్ 52/54లో అక్రమంగా పట్టా పొంది తిష్ట వేసిన వారి పాస్ పుస్తకం రద్దు చేస్తూ ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు తమ ఆధీనంలోకి తీసుకుని, అక్రమ పట్టాకు సహకరించిన వారిపై చర్యలు తీసుకుని, 1/70 చట్టాన్ని పరిరక్షించాలని ఆదివాసీ సంఘాలు జిల్లా అధికారులను కోరుతున్నారు.

**1/70 చట్ట విరుద్ధంగా సర్వే నెంబర్ 52/54 అక్రమ పట్టా ..**

కాదేది భూ కబ్జాదారులకు అనర్హం అన్నట్లు .. రెవెన్యూ శాఖ అధికారుల అండతో భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. మారుమూల పల్లెల నుండి పట్టణ కేంద్రాల వరకు ధన బలంతో, రాజకీయ అండతో ప్రభుత్వ భూములు కబ్జా చేస్తూ ఏజెఈన్సీ చట్టాలకు విరుద్ధంగా అక్రమ పట్టాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో అన్యాక్రాంతమైన సర్వే నెంబర్ 52/54లో బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాల్సిన ఎర్రజెండా పార్టీ గిరిజనేతర నేత అక్రమ దందాకు తెర లేపిన వైనం రెవెన్యూ శాఖ అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. ఈ వ్యవహారంలో కీలకంగా మారిన ఓ గిరిజనేతరుడు ఏకంగా గతంలో అక్రమ పాస్ పుస్తకాలు సృష్టించడంతో ఘనపాటి అని తెలుస్తుంది.

**సర్వే నెంబర్ 52/54 డిజిటలైజేషన్‌లో అంటి మాయాజాలం ...?**

మంగపేట మండలం అకినేపల్లి మల్లారం రెవెన్యూ గ్రామంలో చేసిన కొన్ని గిరిజనేతర మ్యానువల్ పట్టాలకు ఎటువంటి చట్టపరమైన రికార్డు లేదు. కొంతమంది రెవెన్యూ అధికారులు మ్యానువల్ పాస్ పుస్తకాలను భూ బకాసురులకు అమ్ముకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం భూ ప్రక్షాళన పేరుతో నిజమైన రికార్డును డిజిటలైజేషన్ చేయాలని ధరణిపోర్టల్‌ను తెచ్చింది. 1/70 చట్టం ప్రకారం ఉన్న ఆధారాలతో మాత్రమే డిజిటలైజేషన్ చేయాలి. కానీ దానిని విరుద్ధంగా 1/70 చట్టాన్ని తుంగలో తొక్కి 52/54 సర్వే నెంబర్‌ను ఎటువంటి ఆధారాలు లేకుండా 1/70 చట్ట విరుద్ధంగా సూడి అనితమ్మకు తహసిల్దార్ నాగరాజు పట్టా చేసినట్లు రెవెన్యూ రికార్డు తెలుపుతుంది.

**అక్రమ పట్టాలు చేసిన తహసిల్దార్ నాగరాజును విధుల నుండి తొలగించాలి మన్యసీమ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య**



మంగపేట మండలంలోని గిరిజనేతల అక్రమ పట్టా భూములను రద్దు చేయాలి. మంగపేట మండలం తహసిల్దార్ పరిధిలో 23 రెవెన్యూ గ్రామాలు షెడ్యూల్ ఏరియా, ఏజెన్సీ ప్రాంతంలో 2018 సంవత్సరం తహసిల్దార్ అంటి నాగరాజు గిరిజనులకు చెందాల్సిన భూములను, గిరిజన పట్టా భూములు 75వేల ఎకరముల ప్రభుత్వ భూములను గిరిజనేతరులకు అక్రమ పట్టాలు జారీ చేసినారు. అక్రమంగా పొందిన గిరిజనేతర్ల పట్టాలు రద్దు చేసి, తహసిల్దార్ నాగరాజును ఉద్యోగం నుండి తొలగించాలి. అకినేపల్లి మల్లారం గ్రామ సర్వే నెంబర్ 52/54లో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని గిరిజనులకు ఇవ్వాల్సిన పట్టాను ఎలాంటి హక్కులు లేని వారికి ట్రైబల్ ఏరియాలో 1359 ఫ్లస్లీ ప్రకారం నిషేధించబడి నాసిరెడ్డి స్నేహలతకు అక్రమ పట్టా చేశారు. ఏప యాక్ట్ ప్రకారం, ఏప జీవో ప్రకారం గిరిజనేతరురాలైన నాసిరెడ్డి స్నేహలతకు పట్టా పాస్‌బుక్ ఇవ్వబడింది. వారి పట్టా పాస్ బుక్ రద్దు చేయాలి. అకినేపల్లి మల్లారం గ్రామంలో చాలా గిరిజనేతరులకు అక్రమ భూములకు పట్టా ఇచ్చి ఉన్నారు. ఇవి మొత్తం రద్దు చేయాలి. ఇటీవల పత్రికలో వచ్చిన వార్తలు నిజం అనేది మా సంఘం నుండి తెలుపుతున్నాము.

## నకిలీ విత్తనాల ముఠాలు అరెస్ట్




(మొదటి పేజీ తరువాయి..)

ఈ అరెస్ట్‌కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎవి.రంగనాథ్ వివరాలు వెల్లడిస్తూ ఈ ముఠాలోని సభ్యులు రైతుల నుండి తక్కువ దరకు విడిగా విత్తనాలు కొనుగోలు చేసి వాటిని కర్ణాటక రాష్ట్రంలో నిర్వహిస్తున్న విత్తనాల కంపెనీలకు తరలించి అక్కడ విత్తన శుద్ధి చేసేవారు. రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన బిజి3, ఎచ్‌టి పేరుగల పత్తి విత్తనాలు గడ్డి మందును తట్టుకుని ఎక్కువ మార్లు కలుపు తీయాల్సిన అవసరం ఉండదని పేరున్న విత్తనాల కంపెనీల పేర్లతో ఆకర్ష నీయంగా ప్యాకెట్లను తయారు చేసి తెలంగాణ మహారాష్ట్రకు చెందిన డీలర్లకు రైతుకు విక్రయించేవారు. అనుమతులు కలిగిన రుషి, శ్రీగణేష్ విత్తన శుద్ధి కంపెనీ ద్వారా గుజరాత్ రాష్ట్రంలోని నర్మదాసాగర్ కంపెనీ నుండి దిగుమతి అయిన విత్తనాలు ఈ కంపెనీల ద్వారా ఉప విక్రయ అనుమతి దారుడిగా తెలంగాణలోని వివిధ జిల్లాలకు విత్తనాలు విక్రయించేవారు. ఇదే అదనుగా భావించి అసలైన నర్మదా కపంపెనీకి చెందిన విత్తన ప్యాకెట్లను తీసిపోని విధంగా విత్తన ప్యాకెట్లను చేసి తెలంగాణలోని వివిధ జిల్లాలో మరో ముఠా విక్రయించేవారు. నిందుతులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఈస్ట్ జోన్ డిసిపి కరుణాకర్, టాస్క్‌ఫోర్స్ ఎసిపి జితెందర్ రెడ్డి, మామునూర్ ఎసిపి కృపాకర్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి తిరుమల్, వరంగల్ హన్మకొండ జిల్లాల వ్యవసాయ అధికారులు ఉషాదయాల్, దవిందర్ సింగ్, ఇన్స్‌పెక్టర్లు శ్రీనివాస్ రావు, జనార్ధన్ రెడ్డి, అల్లం రాంబాబు, ఎస్.శ్రీనివాస్, మడికొండ సిఐ జి.వేణు, ఏనుమాముల ఇన్స్‌పెక్టర్ ఎ.మహేందర్ ఎస్సైలు సిబ్బందిని పోలీస్ కమీషనర్ అభినందించారు.

## ఎన్.బి.ఐ.టిలో నెహ్రూ యువ కేంద్రం యూత్ ఫెస్టివల్

ఖమ్మం విద్యా విభాగం, జూన్ 8, ప్రభాతవార్త:

జిల్లా నెహ్రూ యువ కేంద్రం, ఖమ్మం ఎస్.బి.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్. ఎస్. విభాగం ఆధ్వర్యంలో గురువారం కళాశాల ఆవరణలో యువ 2023 కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాక ముందు తెలంగాణ కోసం పోరాడిన వారిని గెలిపేసిన వారిని ప్రస్తుత అభివృద్ధితో ముక్కునవేసుకునేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనంతరం ప్రత్యేక అతిథిగా హాజరైన రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర మాట్లాడుతూ ఐటి రంగంలో అమెరికా స్థాయిలో హైదరాబాదు అభివృద్ధి సాధించిందన్నారు. అదే విధంగా అమెరికాలో ఏర్పాటు చేసిన 5 కంపెనీలను ఐటి శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో హైదరాబాదులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత యువత అభివృద్ధి కోసం ప్రభుత్వం కంకణం కట్టుకుందని దీనిలో భాగంగానే ఐటి రంగాన్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.వై.కె.డిస్ట్రిక్ యూత్ ఆఫీసర్ సి. అన్వేష్, భాను ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజు కుమార్, ఎన్.ఎస్.ఎస్. జిల్లా అధికారి శ్రీనివాసరావు, కళాశాల డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలలోని ముగ్గులను పరిశీలించిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం రంగోలి కార్యక్రమాన్ని లకారం ట్యాంకబండ్‌పై నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో మహిళలు వేసిన ముగ్గులను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. సుమారు 300 మంది పాల్గొనడం జరిగింది. ఒకటి, రెండు, మూడు బహుమతులతో పాటు పదిమందికి కన్సలేషన్స్ బహుమతులు పాల్గొన్న అందరికి అందజేస్తానని తెలిపారు.

**-భక్త రామదాసు కలక్షేత్రంలో :** 13వ తారీకు జరిగే మహిళా సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో వీరికి బహుమతులను అందజేస్తారని మెప్మా డిఎంఓ సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, సహాయ కమిషనర్ మల్లీశ్వరి, డిఈ స్వరూపరాణి, శ్రీదేవి, సిఓలు, ఆర్‌పీలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కృషి, పట్టుదలతో తెలంగాణలో చెరువులు కళకళలాడుతున్నాయి

చుంచుపల్లి/సుజాతనగర్, జూన్ 8 – ప్రభాతవార్త:



సీఎం కేసీఆర్ కృషి, పట్టుదలతో తెలంగాణలో చెరువులు జలకళతో కళకళలాడుతున్నాయని, మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు కొత్తరూపం వచ్చిందని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. చుంచుపల్లి మండలంలోని ఎన్‌కెనగర్‌లో ఉన్న చింతలచెరువు వద్ద, సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు వద్ద జరిగిన చెరువుల పండుగ సంబురాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కట్ట మైసమ్మ తల్లికి పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళల బతుకమ్మ, ఆటపాటా, డీజే, డప్పు వాయిద్యాలు సందడి చేశాయి. అనంతరం రైతులకు భోజనాలు వడ్డించారు. సీఎం కేసీఆర్ పట్టుదలతోనే సీతారామా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని, చెరువుల్లో ఉచిత చేప పిల్లలు వేసి మత్స్యకారులకు సంపదను సృష్టించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, కాసాని ఐలయ్య, కంచర్ల చంద్రశేఖరరావు, ఎంపీపీలు భూక్యా సోనా, బదావత్ శాంతి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటలక్ష్మీ, ఈఈ అర్జున్, డీఎఫ్‌వో వీరన్న, ఎంపీటీసీలు, అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయలు దుర్వినియోగం

నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త

దశాబ్ది ఉత్సవాల పేరుతో పార్టీ ప్రచారం చేపడుతూ కోటాద్ది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని ముగ్దుంపురం ఎంపిటిసి చీకటి స్వరూప ఓదేలు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు గడిచిన రెండు సార్లు ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రజలు అవకాశం ఇచ్చిన ఇంత వరకు హామీలను నెరవేర్చకుండా తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటూ మిగులు బడ్జెట్ ఉన్న మన తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌ది అన్నారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చేయలేదన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తామని ఇవ్వలేదన్నారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన మొక్కజొన్న, వరి రైతులకు ఎకరానికి పదివేలు ఇస్తామని ఇవ్వలేదన్నారు. అసైన్డ్ భూముల పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పేదల భూములు లాక్కున్నారన్నారు. కేసీఆర్ తొత్తులు, బినామిలకు సంపన్న వర్గాలకు వర్తించే విధంగా రైతు బంధు స్కీం పెట్టాడన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి పేపర్‌లీకేజి పేరుతో లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నాడన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య అని చెప్పి, ప్రైవేటు యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్నాడన్నారు. నిరుద్యోగకు నెలకి 3016 నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేశాడన్నారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి అసైన్డ్ పేరుతో ఉన్న భూములను గుంజుకున్నాడన్నారు. దళితబంధువు పేరుతో ఒక్కొక్కరికి పది లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పటికి దళితులను మోసం చేస్తున్నాడన్నారు. దళితులను ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి మాట తప్పాడన్నారు. ఇచ్చిన హామీలు అడిగిన ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల మీద ఉక్కుపాదం మోపాడన్నారు. ఇల్లులేని పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టిచ్చి ఇస్తామని మోసం చేశాడన్నారు. ఇల్లు లేని పేదలకు ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి మోసము చేయడమే కాకుండా మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇల్లులేని వారికి మూడు లక్షల ఇస్తామని నమ్మబలుకుతున్నాడన్నారు. రూపు జరగబోవు ఎన్నికల ఓట్ల కోసం గెలుపుకోసం తప్పనిసరి పరిస్థితుల్లో బీసీల మీద కపట ప్రేమలో ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఇస్తామని కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారన్నారు. నేడు రైతులు గ్రామాలలో పండించిన పంటలు దిగుబడి రాక, మిల్లర్లు ధాన్యాన్ని కొనక ఐకేపి సెంటర్లలో, కల్లాలల్లో, రోడ్లమీద కుప్పలు పోసుకొని, కాలము నెత్తిమీద కొచ్చి అడపా దడపా వర్షాలు పడుతుంటే మిల్లర్లు ఒక బస్తాకి 3-4 కేజీలు కట్టిస్తుంటే ఈ ప్రభుత్వం మీదకు బాద వ్యక్త పరుచుచు అధికార పార్టీ ఎమ్మెల్యేలు నాయకులు మీషన్ల కోసము రైస్‌మిల్లర్ల తోటి కుమ్మక్కయి రైతులకు కనీసము పట్టించుకోవడం లేదన్నారు. ఇకనైనా కేసిఆర్‌ను నమ్మకండి అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాటం చెబుతారన్నారు.



## నేరాలు-దారుణాలు

### మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



నల్లబెల్లి, జూన్ 8, ప్రభాతవార్త

బోడ్రాయి పండుగకు ఐదు వేల రూపాయల బట్టలు ఎందుకని భార్య పేర్కొనడంతో మనస్థాపం చెంది భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో రాంపూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం రాంపూర్ గ్రామంలో ఈ నెల 10న బోడ్రాయి ఏర్పాటు చేసుకునే పండుగ సందర్భంగా గ్రామానికి చెందిన శివరాత్రి సునిల్(30) తన భార్యతో బోడ్రాయి పండుగకు ఐదు వేల రూపాయల బట్టలు కొని తెస్తామని పేర్కొనడంతో అతని భార్య ఇంతకు ముందే కిడ్నీ ఆపరేషన్‌కు 50వేల రూపాయల ఖర్చు అయిందని మళ్లి అప్పు చేయడం ఎందుకని ఉన్నదాంట్లో సదురుకున్నామని ఆమె పేర్కొనడంతో మనస్థాపం చెందిన సునిల్ గ్రామ సమీపంలో ఉన్న ఎల్లమ్మగుడి దగ్గర గుర్తు తెలియని గడ్డిమందును ఈ నెల 3వ తారీకు మధ్యాహ్నం తాగడంతో గమణించిన కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు వాహనంలో నర్సంపేటలోని పావని నర్సింగ్ హోమ్‌కు తరళించి చికిత్స చేయించారు. ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారు జామున అందద 1.50 నిమిషాలకు చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని తల్లి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ఎన్.నగేష్‌పేర్కొన్నారు.

### జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**-జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్**

వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:

వెంకటాపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల నందు ములుగు పోలీస్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వృద్దులు, గుత్తికోయలు కొరకు ఆశ్రమం హ్యాండ్ ఆఫ్ హోప్ అనే సంస్థ స్పాన్సర్షిప్‌తో మెగా హెల్త్ క్యాంప్‌ను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ ప్రారంభించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ మెడికల్ క్యాంప్ యొక్క ప్రత్యేకతలు వివరిస్తూ వృద్దులు, గుత్తికోయల కోసం పలు రకాలైన పరీక్షలను ఉచితంగా చేయడం జరుగుతుందని అంతేకాకుండా అర్హులైన వారికి కళ్లద్దాలు ఇవ్వబడతాయని, ఈ మెడికల్ క్యాంప్‌లో భాగంగా వివిధ వ్యాధులకు ముందస్తుగా రక్త పరీక్షలు చేసి తగు సూచనలు ఇస్తారని, బీపీ షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు చేసి అర్హులైన వారికి కళ్ళజోళ్ళు ఇస్తారని, ఎక్స్-రే వంటి పరీక్షలు, వృద్దులకు లేదా గుండె సంబంధిత వ్యాధులను తెలుసుకోవడం కోసం ఈసీజీ, పంటి సంబంధిత బాధితులకు డెంటల్ చెక్ అప్ వంటి పరీక్షలు నిర్వహించి తగు మందులను అందజేస్తారని తెలియజేసారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రత్యేకంగా మహిళల గైనిక్ సమస్యల కోసం మొబైల్ అంబులెన్స్‌ను, ఎస్పీ ప్రారంభించగా, ఎక్స్రే రేడియాలజీ ల్యాబ్‌ను ఓఎస్‌డి అశోక్‌కుమార్ ఐపిఎస్ ప్రారంభించారు. అనంతరం వైద్య పరీక్షలు ముగిసిన వారికి ఎస్పీ ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి అశోక్‌కుమార్ ఐపిఎస్, డాక్టర్ జవహర్ కెన్నెడి, డిఎస్‌పిడిసిఆర్‌బి సుభాష్‌బాబు, డిఎస్‌పి ములుగు రవీందర్, ఎస్ఐ వెంకటాపూర్ తాజుద్దీన్, వెంకటాపూర్ పిహెచ్‌సి డాక్టర్ శ్రీకాంత్, వెంకటాపూర్ సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



### లక్ష్మీపురంలో ఘనంగా చెరువు పండుగ



గోవిందరావుపేట, ప్రభాతవార్త :

గోవిందరావుపేట మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగను గ్రామప్రజలు జరుపుకున్నారు. బోనాలు బతుకమ్మలతో గ్రామస్తులు చెరువు వద్దకు వెళ్ళి బోనాలు గ్రామదేవతలకు సమర్పించి బతుకమ్మ ఆడి బతుకమ్మను చెరువులో నిమగ్నం చేసి గ్రామస్తులు అందరూ కలిసి గ్రామచెరువులో బంతి భోజనాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కళావతి, పంచాయతీ కార్యదర్శి భూక్యా సారయ్య, గ్రామ సర్పంచ్ లావుడియా స్వాతి వాగా, ఉపసర్పంచ్ వెంకన్న, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, మహిళలు ఉత్సాహంగా ఈ పండుగ వాతావరణం చెరువు పండుగను జరుపుకున్నారు.

### మార్కెట్ చైర్మన్‌కు ఘన సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త.

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జడల సురేందర్‌ను ముత్తారం మండలంలోని రామక్రిష్టా పూర్ గ్రామ సర్పంచ్ ఉప్పు సుగణ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళ్ మండల అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ఉపాధ్యక్షుడు సునీల్, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ శ్రీను, దొంగల కొమురయ్య, ఈసంపల్లి రాజమల్లు, దండె రవి, హరీష్, శ్రీనివాస్, సది, మధూకర్, భీమయ్య తదితరులున్నారు.

### సింగరేణి కార్మికులకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు పరచాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

నేడు మంచిర్యాలకు వస్తున్న సిఎం కెసిఆర్ గత సింగరేణి ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ యాజమాన్యంకు ఆదేశాలు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను రద్దు చేయాలని, నూతన అండర్ గ్రౌండ్ మైన్స్ ప్రారంభించాలని, మారు పేర్లపై పని చేసే వారిని సొంత పేర్లపై రెగ్యూలరైజ్ చేయాలని, వారసత్వ ఉద్యోగం అందరికీ అవకాశం కల్పించాలని, డిపెండెంట్‌లకు 40 సంవత్సరాల వయస్సు వరకు ఉద్యోగం కల్పించాలని, విజ్ఞప్తి చేశారు.

### సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను శ్రమదోపిడీ నుంచి విముక్తి చేస్తామని వారిని పర్మినెంట్ చేస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, ఎఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు శనిగల శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి ఆర్జీ 1 ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఛలో కొత్తగూడెం కరపత్రం విడుదల కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ జూన్ 11న ఛలో కొత్తగూడెం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో విజయ, నాగమ్మ, భాగ్యలక్ష్మి, దిలీప్, దుర్గమ్మ, మధుర, దేవమ్మ, కాంట్రాక్టు కార్మికులున్నారు.

### అబ్బాపూర్ లో బట్ట సంచులు పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ నివారణలో భాగంగా ప్రజలకు బట్ట సంచులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు,రమేష్, గునే మల్లారెడ్డి,మహిళలతో పాటు రాజిరెడ్డిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

**మల్హార్‌రావు, జూన్08, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను పురస్కరించుకొని గురువారం మండల కేంద్రమైన తాడిచర్లతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మన ఊరు మన చెరువు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. తాడిచర్ల హనుమాన్ సెంటర్ నుండి ఊర చెరువు వరకు డప్పు చప్పుల్లతో, కోలాటంతో, బోనాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుతో పెద్దఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సుంకరి సత్యనారాయణ, గోనే పద్మ, పీఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాషరావు, రైతు సమన్వయ మండల అద్యక్షుడు గోనే శ్రీనివాసరావు, ఎంపిటిసి రావుల కల్పనమొగిలి, తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సరిత, డీఈ సాయిలు, ఏఈ అశోక్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



కాటారం వార్త



## చిన్నారులకు సునీల్‌రెడ్డి ఆశీర్వాదం

**మల్హార్ రావు, జూన్08, ప్రభాతవార్త**

మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన గంధం విమల, ఓదెలు కుమార్తెలు మేఘన, ప్రజ్ఞక్షల కర్ణవేదన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు చందుపట్ల సునిల్‌రెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్కా మోహన్‌రావు, గంగాధారి సమ్మయ్య, నేరేడుగొమ్ము సుగుణాకర్ రావు, చందు, కోరబోయిన మల్లిక్, లింగన్నపేట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ కమ్‌ను ప్రారంభించిన డీఐజీ సునీత కుమార్ రాయ్

**చర్ల, ప్రభాతవార్త :**

151 బెటాలియన్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌లోని కార్స్ని ప్రధాన కార్యాలయంలో గురువారం సునీత్‌కుమార్‌రాయ్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఆపరేషన్స్) రేంజ్ కొంటా, ప్రద్యుమన్ కుమార్, కమాండెంట్, డిప్యూటీ 151 బెటాలియన్, సంజీవకుమార్, కమాండెంంట్ కలివేరు క్యాంపు కాంప్లెక్స్‌లో 81 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ కొత్తగా నిర్మించిన ఆర్‌సీసీ రోడ్ అండ్ హెర్బల్ గార్డెన్‌ను రేంజ్ కొంట డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆపరేషన్స్) కర్ కమ్‌లను సునీత కుమార్ రాయ్ ప్రారంభించారు. అలాగే వాహిని క్యాంపు ఆవరణలో పర్యావరణం కోసం ఏర్పాటు చేసిన చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించారు. నక్సల్స్ కార్యకలాపాల నిరోధానికి 151 బెటాలియన్‌కు చెందిన ర్యాపిడ్ యాక్షన్ టీమ్ చేత జవాన్లు చెట్లను నాటడం, వివిధ రకాల డెమోలను ప్రదర్శించారు. కార్స్ని సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ అయోధ్య సింగ్, డిప్యూటీ కమాండెంట్ ప్రదీప్ సింగ్ షెకావత్, డిప్యూటీ కమాండెంట్ రంజన్ ప్రకాష్, డాక్టర్ అరుణ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహలత, మెడికల్ ఆఫీసర్, సబార్డినేట్ ఆఫీసర్లు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**జూలూరుపాడు, జూన్ 8 - ప్రభాతవార్త:**

మండలంలోని గుండెపుడి గ్రామంలో గురువారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. పలు శుభకార్యాల్లో బానోత్ విజయబాయితో కలిసి ఆయన పాల్గొన్నారు. జవ్వాది శ్రీను, అరుణల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. ఎండపల్లి చిట్టిబాబు మేనల్లుడు వినయ్ వివాహ వేడుకలో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



**కాటారం, జూన్08, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని కాటారం గ్రామ పంచాయతిలోని చింతల చెరువు వద్ద ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో భాగంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు సర్పంచ్ తోట రాధమ్మ అద్యక్షత వహించగా ఎంపిడివో యం శంకర్‌నాయక్, ఇరిగేషన్ డీఈ రమేష్, కాటారం సీఐ రంజిత్‌రావు, ఎంపిటిసి తోట జనార్ధన్, వార్డు సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో మహిళల ఆద్వర్యంలో బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊరూరా చెరువుల పండుగ

**కాటారం, జూన్08, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని కాటారం మండలంలోని బస్వపూర్, ధన్వాడ, శంకర్‌పల్లి గ్రామాల్లో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో భాగంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో మహిళల ఆద్వర్యంలో బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా దశాబ్ది ఉత్సవాలు



**పలిమెల, జూన్08, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని పలిమెల మండలంలోని పలు గ్రామాల్లో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో భాగంగా వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళల ఆద్వర్యంలో బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్రవంతి, ఎంపిడిఓ ప్రకాష్‌రెడ్డి, పంచాయతి కార్యదర్శి శ్రీధర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఈసారి అసెంబ్లీలో సీపీఐ అభ్యర్థులు అడుగుపెడతారు..!

**కొత్తగూడెం, జూన్ 8 - ప్రభాతవార్త:**

దేశాన్ని విచ్చిన్నకర శక్తుల నుంచి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, అందుకే కమ్యూనిస్టు పార్టీగా తాము దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తున్నామని, బీజేపీ హటావో... దేశ్‌కి బచావో.. అన్న నినాదంతో ముందుకు వెళ్తున్నామని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక తాటిపల్లి రెసిడెన్సిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశంలో మతం పేరుతో లౌకిక విధానానిన దెబ్బతీస్తుందని, కమ్యూనిస్టు పార్టీగా ఒక్క సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో సీపీఐ ప్రజాగర్జన పేరుతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభను జయప్రదం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలు, 450 మండలాల్లో విస్తృత ప్రచారం చేయడం జరిగిందన్నారు. గాంధీని చంపిన గాడ్సే తనవాడు అని చెప్పుకునే బీజేపీ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను కూడా అగౌరవపర్చి ప్రస్తుతం గాంధీ నా వాడే, గాడ్సే నా వాడేనని, సర్దార్ వల్లభాయ్ పటేల్ మనవాడే అంటూ ప్రచారం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. తెలంగాణలో బీజేపీ కంటే సీపీఐ పార్టీ బలంగా ఉందని, అది జిల్లా ప్రజలందరికీ తెలుసునన్నారు. ఈ నెల 15వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రమైన ఖమ్మంలో బీజేపీ నిర్వహించతలపెట్టిన బహిరంగ సభ అట్టర్ ఫెల్యూర్ కాక తప్పదని వ్యాఖ్యానించారు. ఖమనమం జిల్లాలో బీజేపీవారి ఆటలు సాగవని, ఏదో ఒక పార్టీ నుంచి ముఖ్య నాయకులను కొనుగోలు చేసుకునేందుకు కుటీల యత్నం చేయడంతో పాటు అది అలిమి కాకపోవడంతో ఈడీసీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించి భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. ప్రజల ఆప్యాయతలతో కూడిన సభలు మాత్రమే విజయవంతమవుతాయని, సీపీఐ నిర్వహించతలపెట్టిన ప్రజాగర్జన అదే నేపద్యంలో జరుగుతుందన్నారు. కొంతమంది చేతకాని ప్రబుద్ధులు ఏసీ గదుల్లో ఉండి కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేయడం మర్చిపోయామని వ్యాఖ్యానించడం సరిచేయడం సరికాదని, ముఖ్యంగా పేద ప్రజల సమసనయల పరిష్కారంతో పాటు వారికి అవసరమైన అందాల్సిన సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు సీపీఐ పార్టీ పకడ్బందీగా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రరజలు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని, ఆ పార్టీ అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కూడా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అసంఘటిత, కాంట్రాక్టు కార్మికులు వివిధ పరిశ్రమల్లో, సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు, కార్మికులకు వృద్ధాప్య సమయంలో అవసరమైన ఇల్లు, ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు అందించాల్సిన ప్రభుత్వాలు గాలికి వదిలేశాయని ఆరోపించారు. జీవిత చరమాంకంలో అలాంటి బడుగు జీవులు సుఖంగా జీవించేందుకు వీలుగా పెన్షన్లు అందించాలని పేర్కొన్నారు. ఇల్లు నిర్మించడం సాధ్యం కాదనుకంటే లబ్దిదారులను ఎంపిక చేసి రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామన్నారు. గత 35 ఏళ్ల కాలంలో ఎన్నడూ లేని విధంగా ఈ నెల 11వ తేదీన కొత్తగూడెంలో జరగనున్న ప్రజాగర్జన సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. అతిథులుగా కే.నారాయణ, సయ్యద్ అజీజ్‌పాషా, పువ్వాడ నాగేశ్వరరావు, చాడ వెంకటరెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ, ప్రజాగాయకుడు గోరేటి వెంకన్న, విప్లవ సినీ గాయకులు వందేమాతరం శ్రీనివాస్‌లు పాల్గొననున్నారని అన్నారు. ఈ సమావేశంలో సాబీర్‌పాషా, గుత్తుల సత్యనారాయణ, బందెల నర్సయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, వై.శ్రీనివాస్‌రెడ్డి, సలిగంటి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం పోరాడిన యోధుడు భగవాన్‌దాస్

**- ఆయన స్పూర్తితో గుడిసెవాసులందరికీ పట్టాలు**

**- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**



ప్రభాతవార్త- హన్మకొండ:
పేదల బాగు కోసం జీవితాంతం పోరాడిన యోధుడు భగవాన్‌దాస్ అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం సీనియర్ కమ్యూనిస్టు నాయకులు బిఆర్ భగవాన్‌దాస్ 93వ జయంతి వేడుకులను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ అశోక్ జంక్షన్‌లోని భగవాన్ దాస్ విగ్రహానికి చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి జిల్లా కార్యదర్శి కర్రెబిక్షపతి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ వరంగల్ నగరంలో సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికుల హక్కుల కోసం బిఆర్ భగవాన్‌దాస్ పోరాడాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు కోచ్ ఫ్యాక్టరీ, ఇతర పరిశ్రమల సాధనకు, నగరానికి తాగునీటి కోసం పోరాడాలని అన్నారు. ఆనాడు భగవాన్ దాస్ స్థాపించిన గుడిసెల కాలనీలలో పేదలకు నేడు సిఎం కేసిఆర్ సహకారంతో ఇండ్ల పట్టాలు అందించి పేదల కలను సాకారం చేస్తున్నామని చెప్పారు. పట్టాలు ఇచ్చే క్రమంలో ఎంతో మంది పేదలు భగవాన్ దాస్‌ను స్మరించుకుంటున్నారని తెలిపారు. బిఆర్ భగవాన్ దాస్ స్పూర్తితో మిగిలిన గుడిసెవాసులందరికి త్వరలోనే పట్టాలు అందిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బస్వరాజు సారయ్య మాట్లాడుతూ వరంగల్ నగర ప్రజలకు తాగునీటి కోసం భగవాన్‌దాస్ ఆనాటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా అఖిల పక్షాలను కలుపుకొని వరంగల్ బంద్‌కు పిలుపునిచ్చారని దాంతో తాగునీటి సమస్య పరిష్కారం అయిందని గుర్తు చేశారు. పార్టీలు, సిద్ధాంతాలు వైరేఐనా భగవాన్‌దాస్ సూచించిన మార్గంలోనే నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.






## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 8 ప్రభాతవార్త :
రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జేఎన్‌టీయుహెచ్‌లో జరిగిన యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల రాష్ట్ర సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి విశ్వవిద్యాలయాలలో పనిచేస్తూ అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దడం జరిగింది. కాంట్రాక్టు అధ్యాపకులు పరిశోధనలు చేశారు. పేటెంట్లు కూడా కాంట్రాక్టు అధ్యాపకులకు ఉన్నవి హెల్తీ క్వాలిఫైడ్స్ ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి ఆయన డిమాండ్ చేశారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ అధ్యాపకులు అడిగే దానిలోన్యాయం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వీరి డిమాండ్‌ను అంగికరించాలని చెప్పినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రొ.మల్లేశం, న్యాయవాది జీవీఎల్.మూర్తి, టీచర్‌జేఏసీ నాయకులు డా.ఎం.రామేశ్వరరావు, డా.శ్రీధర్‌కుమార్ లోధ్, రేష్మ రెడ్డి, దశరథం, రాజేష్‌కన్నా, కరుణాకర్‌రెడ్డి, మధుశ్రీ పాల్గొన్నారు.



## జనంలో చైతన్యాన్ని నింపేది కళాకారులే

**-ప్రజా గర్జన సభకు వేలాది మంది తరలిరావాలి**

**- ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టెపాక రవి**

ప్రభాతవార్త- హన్మకొండ:
ప్రజలలో చైతన్యాన్ని నింపేది కళాకారులేనని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టెపాక రవి అన్నారు. గురువారం హన్మకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై కొట్టెపాక రవి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, రాజ్యాంగ లౌకిక వ్యవస్థల పరిరక్షణకై భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11న కొత్తగూడెంలో నిర్వహించే ప్రజా గర్జన సభను నిర్వహిస్తున్నారని ఈ బహిరంగ సభకు కవులు, కళాకారులు, మేధావులు, అభిమానులు వేలాదిగా తరలిరావాలని కోరారు. ప్రతి పేదవాడి జననాడి కళాకారులే అని ఉద్యమాలకు ఊపిరి కళాకారులేనని, జనంలోని చైతన్యాన్ని నింపే ఆరోప్రాణమే కళాకరుల నాట్యబృందం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కలకోట ప్రభాకర్, అంబాల గట్టయ్య, పల్లె రామ గాదె భూషణం, బైరపాక అనిత, రాజారావు, శిల్ప, అనిషా, శిరీష, డప్పు కళాకారులు భాస్కుల నర్సయ్య, గాదె సమ్మయ్య, కోలాట బృందం, బట్టు పావని, నళిని సింధు, యక్షగానం కళాకారులు సమావేశంలో పాల్గొన్నారు.

## స్టాల్స్‌ను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్



ప్రభాతవార్త-హన్మకొండ:
తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నేరెళ్ల వేణు మాధవ్ కళా ప్రాంగణంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ తెలంగాణలో నీలి విప్లవం, ముదిరాజ్‌లకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ, తెలంగాణలో ఆక్వా పార్కు ఏర్పాటు, మత్స్య సహకార సంఘాలకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, ముదిరాజ్‌లకు చేపల అమ్మకం కోసం ఎక్స్ ఎల్, బొలెరో వెహికల్ ఉచితంగా అందచేస్తామని అన్నారు. మత్స్య సహకార సంఘాలకు ఆర్థిక చేయూతను అందిస్తామని రాష్ట్రంలో చేపల ఉత్పత్తి తెలంగాణ ఏర్పడే నాటి 1.50 లక్షల టన్నుల కాగా నేడు చేపల ఉత్పత్తి 4.38లక్షల టన్నులకు పెరిగింది అని అన్నారు. రిజర్వాయర్లలోని చేపల పెంపకానికి అనుమతి, అన్ని వృత్తి, బీసీ కులాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటోంది అని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా ఛైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మత్స్య శాఖ అధికారులు, ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి పేరు వస్తుందనే రైల్వే పీవోహెచ్‌కి భూమి కేటాయింపులో తాత్సర్యం



ప్రభాతవార్త- హన్మకొండ:
బిజెపికి పేరు వస్తుందనే నెపంతోనే రైల్వే పీవోహెచ్‌కి పూర్తి స్థాయి భూమి కేటాయించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తత్సరం చేస్తుందని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ అన్నారు. గురువారం పీవోహెచ్ ప్రాజెక్టు స్థలం, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం ఉన్న పరిశ్రమలు తీసేని ఆ భూములను బిఆర్ఎస్ నాయకులకు కట్టబెడుతున్నాడన్నారు. స్థానిక ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ కాజిపేట అభివృద్ధి పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే 10.17 ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. దాదాపు 7000 మందికి ఉపాధి కల్పించే ప్రాజెక్టుపై నిర్లక్ష్యం ఎందుకన్నారు. కాజిపేట రైల్వే అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిర్ర నర్సింగ్‌గౌడ్, గుంటి కుమారస్వామి, చాంద్‌పాషా, భగవాన్ ఉపాధ్యా, గందసిరి శ్రీకాంత్, అరణ్యారెడ్డి, పెసరు తిలక్, కమల్, ఐనోష్, సుంచు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఉస్మానియా గోడపత్రిక ఆవిష్కరణ



ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 8 ప్రభాతవార్త :
నేడు ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాలలో తెలంగాణ రాష్ట్రంలో వివిధ యూనివర్శిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ యూనివర్శిటీ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న ఛలో ఉస్మానియా మహాసదస్సు గోడపత్రిక ఆవిష్కరణ గురువారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ నాయకులు విడుదల చేయడం జరిగింది. ఈసందర్భంగా కేయూ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఛైర్మన్ డాక్టర్ పి.కరుణాకర్‌రావు మాట్లాడుతూ ఉన్నత విద్యార్హతలుకలిగిన కాంట్రాక్టు అధ్యాపకులు 20ఏళ్లకు పైగా అనుభవం ఉన్నప్పటికీ రెగ్యులరైజేషన్‌కు నోచుకోవడం శోచనీయమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. సదస్సులో సుప్రీం కోర్టు మాజీ జడ్జి సుదర్శన్‌రెడ్డి, ప్రొ.హరగోపాల్, అల్లంనారాయణ, కె.శ్రీనివాస్, టి.పాపిరెడ్డి, ప్రొ.రామచంద్రం, ప్రొ.సత్యనారాయణ, ప్రొ.సి.ఖాసీం, ప్రొ.కిషన్‌తోపాటు వివిధ యూనివర్శిటీల కాంట్రాక్టు అధ్యాపక జేఏసీ నాయకులు పాల్గొంటారని తెలియచేశారు. కార్యక్రమంలో డా.బైరెడ్డి నిరంజన్, డా.మామిడి లింగయ్య, డా.మాదాసి కనకయ్య, డా.వెంకట్‌గోపీనాథ్, కన్వీనర్ డా.సాదు, రాజేష్ పాల్గొన్నారు.

## 14నుంచి మౌలానా అబ్దుల్ ఉర్దూ విశ్వవిద్యాలయం పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 8 ప్రభాతవార్త :
హన్మకొండ సుబేదారిలోని యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మౌలానా అబ్దుల్ నేషనల్ ఉర్దూ విశ్వవిద్యాలయం ఓపెన్ డిస్టెన్స్ లర్నింగ్(ఓడీఎల్), డిగ్రీ, పీజీ, పీజీ డిప్లమా ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 14వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు యూనివర్శిటీ కోఆర్డినేటర్ డా.ఫాతిమా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించబడుతాయని తెలిపారు.

# ఘనంగా చెరువుల పండుగ

## -గోదారమ్మతల్లికి జల హారతినిచ్చిన ఎమ్మెల్యే పెద్ది





**నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త**

తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం చెరువుల పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాదన్నపేట కట్టమీద నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గోదారమ్మతల్లికి జలహారతినిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం సిద్దించిన నాటి నుండి నేటి వరకు వ్యవసాయ రంగంలో సాధించిన పురోగతని ప్రజలంతా గమనించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్నట్టి హరీష్‌రావు కృషితో మిషన్ కాకతీయ క్రింద నియోజకవర్గంలోని మొత్తం 272 చెరువులను 66 కోట్ల రూపాయలతో అభివృద్ధి పరిచి 35 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం జరిగిందన్నారు. అంతేగాక 36 కోట్ల రూపాయలతో 13 చెక్‌డ్యాంలను నిర్మించుకున్నాం. 8 కోట్ల రూపాయలతో మాదన్నపేట మినీ ట్యాంక్‌బండ్ పనులు ప్రారంభంతో పాటు బోటింగ్ ఏర్పాటు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. 3 కోట్లతో పాఖాల పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామన్నారు. ఎమ్మెల్యే పెద్ది కృషితో రంగాయ చెరువు ప్రాజెక్టు నుండి మాదన్నపేటకు గోదావరి నది జలాలు. గత రెండేళ్లుగా నిండుకుండలా మాదన్నపేట ట్యాంక్‌బండ్. వ్యవసాయం, నీటిపారుదల శాఖలతో పాటు ప్రజా సంక్షేమం, అనేక రంగాల్లో సమూలాభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో 60 ఏండ్ల చీకటి పాలనను అంత మొందిచే దిశగా సాగుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ధి ఉత్సవాల్లో తెలంగాణ సాంస్కృతిక కళలను పెంపొందించుకొని ఒక పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నందున గర్తిస్తూ ఇదే ఉత్సాహంతో ప్రజలందరిని పాలనలో మరింత భాగస్వామ్యం చేస్తూ ముందుకెళ్తున్నామన్నారు. నేటి కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు నర్సంపేట రూరల్ మండల ఎంపిపి, జడ్పిటిసి, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, ఆర్‌డివోలు, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు, నాగుర్లపల్లి, మాదన్నపేట గ్రామాల రైతులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పిఎసిఎస్ చైర్మన్, పట్టణ మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు, పార్టీ అధ్యక్షులు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపురంలో..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై చెరువుల్లో పూలను చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో నదీ జలాల నుండి, చిన్న చిన్న కుంటల వరకు జల కళ ఉట్టిపడేలా సీఎం కేసిఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని రైతన్నలకు రెండు పంటలకు సరిపాడా నీరందిస్తున్నారన్నారు. కాగా బతుకమ్మలు, బోనాలతో మహిళలు ఊరురా ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, ఏసిపి సంపత్‌రావు, ఎంపిడివో సుమనవాణితో పాటు మహిళా సంఘాల సభ్యులు, గ్రామ సర్పంచ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గొండిలో..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిరుపేదలకు వరం లాంటిదని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని గిర్నిబావి తిమ్మంపేట పీజతండా గ్రామాల్లో గురువారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఊరురా చెరువుల పండుగ ఘనంగా నిర్వహించారు. ముందుగా మహిళలు బతుకమ్మలతో ఊరులో ఉన్న చెరువుల వద్దకు వెళ్లి బతుకమ్మలను ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుందన్నారు. గ్రామాల్లో చెరువులన్ని నిండు కుండలా కలకలలాడుతున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు పిండి.కుమారస్వామి, మాలోతు చంద్రునాయక్, సర్పంచ్‌లు కూస సమత రాజు, మోడెం విద్యాసాగర్, మంగమ్మ, ఉపసర్పంచ్ కత్తియా కాంబ్రం, డిపోవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు రమేష్, రాజు, సీఏలు రడం కవిత, రజిత, గ్రామ పంచాయతీ సిబ్బంది అశోక్‌రెడ్డి, ముస్కు రాజు తదితరులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో..

తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నల్లబెల్లి మండలంలోని అన్ని గ్రామాలలో సమీప చెరువుల వద్ద చెరువుల పండుగ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా అంగరంగ వైభవంగా గురువారం జరిగింది. మండలంలోని గోవిందాపూర్ శివారు రంగాయ చెరువులో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గోవిందాపూర్ నుండి మహిళలు గ్రామస్తులు బతుకమ్మలతో ఆయనకు స్వాగతం పలుకగా ఎడ్లబండిపై స్వారీ చేస్తూ తన చిన్ననాటి జ్ఞాపకాలను ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన చెరువుల పండుగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గానికి శాశ్వత జల కళ లభించిందని నేడు గ్రామాలలో జరుగుతున్న అసలైన చెరువుల పండుగ ఇదే అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎండిన చెరువులు నేడు మండుటెండల్లో సైతం నిండుకుండలా కనిపిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ఒకప్పుడు వానపడితే తప్పా పంట పండేది కాదని ఇప్పుడు రామప్ప, పాఖాల, రంగాయ చెరువులకు ప్రాజెక్టుల ద్వారా సంవత్సరం పొడవున వంద శాతం సాగునీరు లభిస్తుందన్నారు. గోదావరి జలాలతో నర్సంపేట సస్యశ్యామలంగా ఉందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో మహిళలు బోనాలు, బతుకమ్మలతో గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహించి సమీప చెరువు వద్ద బతుకమ్మ ఆటపాటలు, కోలాటాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో శ్రీనివాస్, ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, మండల ప్రత్యేక అధికారి, జిల్లా షెడ్యూల్ కులాల అభి వృద్ధి అధికారి పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ దూలం మంజుల, ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివి ధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, రైతు సమన్వయ సమతి నాయకులు మహిళలు రైతులు పాల్గొన్నారు.

### నెక్కొండలో...

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా నెక్కొండ మండల వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్న ఊరురా చెరువుల పండుగ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ తహసీల్దార్ వెంకన్న, ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్, కొమ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, వార్డు మెంబర్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట సాంబయ్య, సెక్రటరి, వార్డు సభ్యులు, మహిళా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పడ్డాకే పల్లెల్లో జలకళ



**చెన్నారావుపేట, జూన్ 8, ప్రభాతవార్త**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకనే పల్లెల్లో జలకళ ఉట్టిపడుతుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అమీనాబాద్, లింగగిరి గ్రామాల్లో జరిగిన ఉత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమీన్‌సాగర్ అక్కల్‌దేవి చెరువులో స్థానిక రైతులు మహిళలతో కలిసి జలాల్లో బంతిపూలు చల్లారు. ముందుగా ఎమ్మెల్యేకు బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో తెలంగాణ ప్రాంతంలో ఒక పంట కూడా సరిగా నీళ్ల ఉండని పరిస్థితి ఉండేదన్నారు. అలాంటిది తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే రెండు పంటలకు సమృద్ధిగా సాగు జలాలు వస్తున్నాయన్నారు. ఊరువాడ, పల్లె పట్టణం అనే తేడా లేకుండా చుట్టు పాడిపంటలు, సాగుజలాలు ఉన్నాయన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కృషి ఎంతో ఉందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కట్టుబడి ఉన్నామన్నారు. రానున్న రోజుల్లో రైతులకు మరిన్ని సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తినాయక్, రైతుబందు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, ఎంపిటిసిలు కడారి సునిత సాయిలు, పరకాల లక్ష్మి రాజన్న, వివిధ గ్రామాల సర్పంచ్‌లు మాదారపు భాస్కర్, జాటోతు స్వామినాయక్, శ్రీనివాస్, మంగమ్మ మేగ్యానాయక్, మాజీ ఎంపిపిలు వీరారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లాపురం ఐల్య, మాదారపు శ్రీనివాస్, మెడబోయిన కుమరస్వామి పాల్గొన్నారు.




## మంజునాథ గోశాల ఆధ్వర్యంలో లేగ దూడల పంపిణీ



**నెక్కొండ, జూన్ 8, ప్రభాతవార్త**

మంజునాథ గోశాల ఆధ్వర్యంలో పీట కలుబొడు తండ మండలం నెక్కొండలో లేగ దూడలు పంపిణీ కార్యక్రమంలో 10 మంది రైతులకు లేగ దూడలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పంపిణీ జరిగింది. తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పార్టీ నుంచి కనీసం 5 ఎమ్మెల్యే,ఎంపీ టికెట్లను గో రక్షకులకు కేటాయించాలి. తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ కోట నుండి గో రక్షకులకు ఎమ్మెల్సీగా నియమించాలని రాస్ట్రంలో పశుగ్రాశం నీటి కొరత తీవ్రంగా ఉన్నందున గోశాల ఉచితంగా పశుగ్రాసం నీరు అందించుటకు ప్రభుత్వ తక్షణమే చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోశాల ప్రతినిధులు రెడ్డి గ్రామ సర్పంచ్ వీరన్న, రైతులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గాడిపెల్లి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి సెంటర్‌లో అక్షరాభ్యాసం



**నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త**

తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా శాఖ పరంగా ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట నాల్గో అంగన్‌వాడి కేంద్రంలో స్థానిక అంగన్వాడీ టీచర్ నల్లా భారతి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, వెంకటేశ్వర్లుతో ప్రీ స్కూల్ పిల్లలచే అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎంఎస్సీ కమిటి సభ్యురాలు గడ్డం భవాని, తల్లులు బానోతు అఖిల, కాసాని కృషిత, కక్కెర్ల రవళి, బొల్లు శ్రావణి, గీత తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలి



**దుగ్గొండి, జూన్ 8, ప్రభాతవార్త**

గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలని స్థానిక సర్పంచ్ మోడెం విద్యాసాగర్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబయట ఉన్న పిల్లలను బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నభోజనం, రవాణా సౌకర్యం, ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న పాఠశాలలను కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు దీటుగా పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పెంచాల స్వామి, ఉపాధ్యాయులు మొగిళి, రాజు, గ్రామస్తులు మచ్చిక కిరణ్, తోటకూరి ఐలయ్య, సౌడారపు బాలయ్య, శ్రీనివాసచారి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వెంకటాపూర్‌లో బడిబాట కార్యక్రమం

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి

ఉచిత యూనిఫాం, పాఠ్యపుస్తకాలు

నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం

జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని




**వెంకటాపూర్, జూన్ 8, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జనగాం బాబురావు ఆధ్వర్యంలో, డీసీఈబి సెక్రటరీ విజయమ్మ, స్థానిక ఎంపీటీసీ జంగిలి శ్రీలత, మండల్ కో ఆప్షన్ సభ్యులు జబీర్ తో కలిసి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ చీకుర్తి రమేష్‌లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ జి. పాణిని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా 2 జతల స్కూల్ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడి గ్రుడ్లు అందిస్తున్నామని, అలాగే అన్ని అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన చేస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం నుండి డిజిటల్ తరగతులు బోధించడానికి డిజిటల్ టీవీలు, ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మన ఊరు మన బడి ప్రోగ్రాంలో జిల్లాలో మొదటి దశలో 125 స్కూళ్లను ఎంపిక చేసి అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్లు, మరుగుదొడ్లు, హ్యాండ్ వాష్, డ్రింకింగ్ వాటర్, కాంపౌండ్ వాల్, ఎలక్ట్రిఫికేషన్, రిపేర్లు వంటి అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు, ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు, ఇన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని డీఈఓ ఈ సందర్భంగా కోరారు. అంగన్ వాడీ కేంద్రాలలో చదివే బడి ఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలకు పౌష్టికాహారం అందించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని అంగన్ వాడీ టీచర్ చంటి రజితకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఈబి అసిస్టెంట్ సెక్రటరీ యాసం విక్రం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, ఉపాధ్యాయులు ఎమ్డీ. ఫిరోజ్, అంబేద్కర్, కిరణ్, సాంబయ్య, శ్రీనివాస్, ఒడేలు వేణుగోపాల్, అడిచర్ల రాజయ్య, రికార్డు అసిస్టెంట్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల పండుగ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



**వెంకటాపూర్(రామప్ప), ప్రభాతవార్త ::** తెలంగాణ రాష్ట్రంలో చెరువులు నిండు కుండలా పురుడు పోసుకుంటున్నాయని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామంలో జరిగిన చెరువుల పండుగ కార్యక్రమంలో సర్పంచ్ కొయ్యల జయలక్ష్మీతో కలిసి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా ప్రారంభించారు. చెరువుపై ఏర్పాటు చేసిన భోజనాన్ని ప్రజలకు తస్లీమా వడ్డించారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ .. రాష్ట్రంలో చెరువులు జలకళతో ఉంటూ పంటలు సమృద్ధిగా పండుతున్నాయని తస్లీమా అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొయ్యల జయలక్ష్మి – భద్రయ్య, కార్యదర్శి హైమద్‌పాషా, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కన్నాయిగూడెం మండలంలో ఊరూరా చెరువులు ఎండేగా ..

-మండలంలోని చెరువుల్లో చుక్క నీరులేదు ..

-గండిపడ్డ కంతనపల్లి పెద్ద చెరువు పునఃరుద్ధరించడంలో అధికారులు వైఫల్యం



**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :** కన్నాయిగూడెం మండలంలో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమం ద్వారా ఇరిగేషన్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు పనితీరు బహిర్గతం అవుతుంది. మండలంలో ప్రతి గ్రామపంచాయతీకి 3 నుండి 5 చెరువులు ఉన్నాయి. కానీ ఒక్కటి .. రెండు .. చెరువులు మినహా ఒక్క చెరువులో కూడా నీటి చుక్క కూడా లేకపోవడం మండలంలో ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారుల పనితీరును మండల ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలో మిషన్ కాకతీయ పేజ్ 1 ద్వారా 13 చెరువులు, 381.14 లక్షల ఖర్చుతో, మిషన్ కాకతీయ పేజ్ పేజ్ 2 ద్వారా 15 చెరువులు రూ.257.87 లక్షల ఖర్చుతో, మిషన్ కాకతీయ పేజ్ 3 ద్వారా 4 చెరువులను రూ.22.98 లక్షల ఖర్చుతో మొత్తం 32 చెరువులను 662.99 మరమ్మత్తు పనులను చేపట్టారు. దీనితో చెరువుల నీటిసామర్థ్యం పెంచామని తద్వారా ఆయకట్టు సాగుదల పెరిగి రైతులు సిరులు పండిస్తున్నారని, ఇరిగేషన్ అధికారులు ప్రభుత్వాన్ని ప్రజలను ప్రగల్భాలకు గురిచేస్తున్నారు కానీ వాస్తవంగా మండలంలోని చెరువులో నీరు లేదనేది మండల ప్రజలు తెలిసినా విషయమే .. మండలంలో 662.99 లక్షల ఖర్చుతో నీటి నిల్వలు సామర్థ్యం ఏర్పాటు చేస్తే చెరువుల్లో నీరేదని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కంతనపల్లి పెద్ద చెరువు మత్తడిపడి చెరువు కట్ట తెగిపోతే సంవత్సరాలు గడిచినా ఇప్పటికి చెరువుకు మరమ్మత్తులు చేయకుండా ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వహించడం వల్ల కంతనపల్లి రైతులు, కొన్ని సంవత్సరాలు నుండి చెరువు కింది పంటలు వేసుకునే పరిస్థితి లేదని ఆరోపిస్తున్నారు మండలంలో చెరువుల అభివృద్ధి ఇంత దారుణమైన పరిస్థితిలో ఉంటే ఇరిగేషన్ అధికారులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాగే మండలంలో చెరువుల పునఃరుద్ధరణ, చెరువుల పరిరక్షణ, ప్రతి చెరువుపై ఎంత ఖర్చు చేశారు. చెరువులో నీటి సామర్థ్యం ఏ స్థాయి ఉందో ప్రతి చెరువుపై ప్రత్యేక కథనం వార్త పత్రిక ప్రచురించనుంది.

# రాజీవ్‌గాంధీ క్విజ్ ఆన్‌లైన్ పోటీలను సద్వినియోగం చేసుకోండి

-మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోడి సతీష్‌కుమార్



**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్ పిలుపు మేరకు తాడ్వాయి మండల కేంద్రంలో బుధవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోడి సతీష్‌కుమార్ మాట్లాడుతూ .. హైద్రాబాద్ ప్రియాంకగాంధీ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్రం నందు ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ క్విజ్ పోటీ పరీక్షల్లో పాల్గొని విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు, యువకులకు గత కొన్ని నెలల క్రితం రాజీవ్‌గాంధీ క్విజ్ ఆన్‌లైన్ పోటీల గురించి వివరించారు. తాడ్వాయి మండలం నుండి అధిక సంఖ్యలో యువత క్విజ్‌లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బహుమతులు గెలుచుకోవాలని వివరించారు. ఈ క్విజ్ ఆన్‌లైన్ పోటీలలో పాల్గొనే యువతీ, యువకులు 7661899899 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇస్తే రాజీవ్‌గాంధీ క్విజ్ ఆన్‌లైన్ కోసం లింక్ వస్తుందని, అందులో రిఫరల్ కోడ్ 1129 నమోదు చేయాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రథమ బహుమతిగా ల్యాప్‌టాప్, ద్వితీయ బహుమతిగా స్మార్ట్‌ఫోన్, తృతీయ బహుమతిగా టాబ్లెట్‌తో పాటు 40 కన్సోలేషన్ బహుమతులుగా 10 స్మార్ట్ వాచెస్, 10 ఇయర్ ఫోర్డ్స్, 10 హార్డ్ డిస్క్, 10 పవర్ బ్యాంకులు అందజేశారు. క్విజ్ ఆన్‌లైన్ పోటీలలో 60 ప్రశ్నలకు 60 నిమిషాలు ఉంటాయని, ఈ నెల 18న జరగబోయే క్విజ్ ఆన్‌లైన్ పోటీలలో యువతీ, యువకులు అత్యధికంగా పాల్గొనేలా కృషి చేయాలని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు వివరించాలని, ఇది ఒక ఎన్నికల ప్రచారం వలె నిబద్ధతతో గడపగడపకు కాంగ్రెస్ రైతు డిక్లరేషన్, నిరుద్యోగ డిక్లరేషన్ తీసుకుని వెళ్లేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** మంగపేట మండలం, రమణక్కపేట గ్రామ పంచాయతీపరిధిలో ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్నా ఇల్లెందుల రామారావు ఉషారాణి దంపతులు గత కొంతకాలంగా అనారోగ్య కారణాల చేత తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమాచారాన్ని స్థానికులు శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్‌కు తెలపగా ట్రస్ట్ సభ్యులు గురువారం వారి కుటుంబాన్ని కలిశారు. ఇల్లెందుల రామారావుకు ఇటీవల కడుపులో గడ్డలు అవడంతో ఆపరేషన్ చేయించుకోని మంచానికి పరిమిత అయ్యాడు. అతనికి చేదోడు వాదోడుగా ఉంటున్నాతన భార్య ఉషారాణి ఇటీవల అనుకోకుండా జారి పడటంతో మోకాలుకు తీవ్ర గాయం అయ్యి నడవలేని పరిస్థితి ఏర్పడింది. దానితో ఇద్దరు మంచానికి పరిమితం అయ్యారు. కూలికెలితే గాని పూట గడవని పరిస్థితి, ఆసుపత్రికి వెళ్ళుటకు డబ్బులు లేని నిస్సహాయ స్థితిలో ఉన్న వారి కుటుంబాన్ని ట్రస్ట్ సభ్యులు కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, బాడిశ ఆదినారాయణ, దుమ్ముల వీరాస్వామి, ఇందారపు రమేష్, మునిగల మహేష్, చౌలం వేణువర్ధన్, గట్టిపల్లి అర్జున్, కొమరం శివాజీ, గ్రామస్తులు సముద్రపు జగదీష్, ఇల్లెందుల సమ్మయ్య, లక్ష్మయ్య, కిరణ్, మేడ నాగసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం చెరువును ఏమిబాగుచేశారని

## చెరువు పండుగ చేస్తున్నారు.. మంత్రి కాన్వాయిని అడ్డుకున్న రైతులు

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా బయ్యారం పెద్దచెరువు బాగు కోసం తెలంగాణ ప్రభుత్వం తట్టెడు మట్టికి కూడా నిదులు ఇవ్వలేదని చెరువు అభివృద్ధికి నిదులు ఇవ్వడం ఇష్టంలేని ప్రభుత్వంకు చెరువు పండుగ ఈ చెరువు వద్ద చేసే హక్కులేదని చెరువు పండుగ చెయ్యవద్దని బయ్యారం చెరువు ఆయకట్టు రైతులు బారిగా ఆందోళనతో పాటు నిరసన తెలిపారు. దశాబ్దిఉత్సవాలలో బాగంగా శుక్రవారం బయ్యారం పెదద్దచెరువు కట్టపై చెరువు పండగ ఏర్పాటు చెయ్యగా ఈ కార్యక్రమానికి మంత్రి రాగా మంత్రి కాన్వాయిని కట్టవద్దనే రైతులు అడ్డుకున్నారు. మీరు చెరువులు అభివృద్ధి చేసిన చోట చెరువుల పండుగలు జరుపుకోండి కాని నయాపైసా కూడా ఇవ్వని మీరు ఎందుకు జరుపుతున్నారు ఇదే సమయంలో ప్రకృతి దయవల్ల చెరువులో 14అడుగుల నీరు ఉంటే మీ సహకారంతో చేపల కోసం నీటిని విడుదలచేసి చెరువులో నీరులేకుండా చేసే అదికారం మీకు ఎవ్వరిచ్చారు. 15రోజులుగా చెరువులోని నీరును అక్రమంగా తరలిస్తున్నారని అదికారులను నిలదీస్తే తాము ఏమి చెయ్యలేమని మంత్రులు, ఎమ్మెల్యేల వత్తిడిఉందని చెబుతున్నారని చెబుతూ తూములను మాత్రం మూయడంలేదు. యదావిదిగానే పెట్టర్ను తీసి నీటిని వదులుతున్నారు. అదికారం ఉందికదాఅని నీటిని ఇష్టం వచ్చినట్టు

**అదికారులు చేపలవాళ్ల కోసం వదిలేస్తున్నారు**

రైతుల మాట వినరు రైతులకు నీటిఅవసరం ఉన్నసమయంలో మాత్రం చట్టం ఒప్పుకోదు అనే అదికారులు ఇప్పుడు మాత్రం అచట్టం గుర్తుకురాదాఅని రైతులు ప్రశ్నించారు. రైతులు బారి ఎత్తున వచ్చి కాన్వాయిని అడ్డుకోవడంతో పోలీసులు అందోళన కారులను నెట్టివేశారు రైతులను చెరువు కట్టవైపుగా పోకుండా అడ్డుకున్నారు. దీంతో రైతులుకట్టవద్దనే నిరసనతెలిపారు. ఈనిరసన కార్యక్రమంలో ఆయకట్టురైతులతో కాంగ్రెస్ నాయకులు కంబాలముసలయ్య నాయిని శ్రీనివాస్ రెడ్డి, ప్రజాపంథా నాయకులు జగన్న, మదుసూదన్‌రావు, ఎన్‌డి నాయకులు బండారి అయిలయ్య, నందగిరివెంకటేశ్వర్లు, భూషన్‌రావులు ఉన్నారు.





# మత్స్య పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

## ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



ములుగు, జూన్ 8, ప్రభాతవార్త : మత్స్య పారిశ్రామిక రంగాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్, క్రిష్ణ ఆదిత్య అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో గురువారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మత్స్య రంగం అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ రూపొందించిన బుక్‌లెట్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం ఫిష్ ఫెస్టివల్ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నీలి విప్లవం వచ్చిందని, చేపల ఉత్పత్తి రెట్టింపైందని, చేపల వృద్ధి గణనీయంగా పెరిగిందని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం నీటివనరులలో ఉచితంగా చేప పిల్లలు, రొయ్య పిల్లలను వేస్తుందని, వాహనాలను రాయితీ పై అందిస్తుందని తెలిపారు. జిల్లాలోని రామప్ప, లక్నవరం, నరసింహ సాగర్, గుండ్ల వాగు చెరువులలో అధికంగా చేపల పెంపకం జగుతుందని అన్నారు. చేపలు తినడం వలన అధికంగా న్యూట్రిషన్స్ ఉత్పత్తి అవుతాయని, ఆరోగ్యానికి ఎలాంటి హానిచేయని మంచి కొలెస్ట్రాల్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ మరో రెండు రోజులు 9, 10 వ తేదీలలో కూడా నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో వివిధ రకాల చేప ఉత్పత్తులు, వంటకాలు తయారు చేసి అమ్మనున్నట్లు ఆయన వివరించారు. జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఫెస్టివల్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులు, మత్స్యకారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తరువాత ప్రభుత్వ మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీత తీయడం, నీటి ప్రాజెక్టుల నిర్మాణం చేయడంతో వ్యవసాయ రంగంతో పాటు మత్స్యకారులకు ఉపాధి కలుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా మత్స్యకారుల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని ఆయన అన్నారు. కాగా మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నల్లగుంట సభ్యులు వివిధ రకాల చేపల వంటకాలు తయారుచేసి స్టాల్‌లలో ప్రదర్శించారు. ఫిష్ ఫ్రై, ఫిష్ బిర్యానీ, ఫిష్ కట్లెట్, ఫిష్ వడ, రొయ్యల ఫ్రై అద్భుతమైన వంటకాలను తయారు చేసి విక్రయించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఫిషరీస్ అధికారి శ్రీపతి, ములుగు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సాదు రఘు, చలా ్వయి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, మల్లంపల్లి సహకార సంఘం అధ్యక్షులు కొమరం ప్రభాకర్, జిల్లా పేసా కో ఆర్డినేటర్ సురేందర్, వాజేడు ఫిష్ ఫార్మర్ వర్మ, ములుగు మహిళా మత్స్య పారి శ్రామిక సహకార సంఘం అధ్యక్షురాలు దోలి కళావతి, దోలి రమేష్, పాముల రమేష్, ఫిషరీస్ ఇన్స్‌పెక్టర్ మౌనిక, కృష్ణ మత ్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన మంత్రి దయాకర్‌రావు

## ఘనంగా చెరువుల పండుగ

తొర్రూరు రూరల్, జూన్ 8, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని సోమారం, గుర్తూరు చెరువుల్లో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని స్వయంగా బోనమెత్తారు. అనంతరం చెరువుల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలోని వాతావరణం, భౌగోళిక పరిస్థితులు, నీటి వనరుల లభ్యత, సామాజిక స్థితిగతులను బట్టి కొన్ని శతాబ్దాల క్రితం కాకతీయ రాజులు స్థానిక పరిస్థితులను గుర్తించి ఆనాడే గొలుసుకట్టు చెరువుల నిర్మాణం ద్వారా గ్రామాలను స్వయంసమృద్ధిగా తీర్చిదిద్దడమే గాక సమగ్ర అభివృద్ధికి ఒక కేంద్రంగా గ్రామాలను తయారుచేశారన్నారు. రాజుల కాలంలోనే తెలంగాణలో చెరువులను నిర్మించి కాలువలు ఏర్పాటు చేయడం ద్వారా సాగునీటి, త్రాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించారని అయితే ఉమ్మడి పాలకులు వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత సిఎం కేసీఆర్ నేతృత్వంలో ఆనాటి చెరువులను తిరిగి పునరుద్ధరించడం ద్వారా పూర్వ వైభవం తెచ్చారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.




# కురవిలో బొడ్రాయి ప్రతిష్ట

## దర్శించుకున్న ప్రజాప్రతినిధులు



కురవి, జూన్8, ప్రభాతవార్త

మండలకేంద్రంలో బొడ్రాయి పునప్రతిష్ట కార్యక్రమాన్ని గురువారం వేదమంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా బుక్క స్వాతివీరన్న దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆడపడుచులు మంగళ హారతులు పట్టి బోనాలు సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా కురవి పెద్దచెరువు వద్ద గంగమ్మతల్లి ప్రతిప్రతిష్ట, ముత్యాలమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపి కవిత, ఎమ్మెల్యే రెడ్యానాయక్, కాంగ్రెస్ నియోజకవర్గ బాద్యులు రాంచంద్రునాయక్, జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డిలు బొడ్రాయిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రాజునాయక్, సోమిశెట్టి శ్రీనివాస్, ముత్యం వెంకన్నగౌడ్, బాదెనాగన్న, సుందర్‌నాయక్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటి కష్టాలను తీర్చిన అపర చాణిక్యుడు కేసీఆర్

## ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, జూన్8, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాలను అమలుచేసి రైతులను రాజును చేసిన అపర చాణిక్యుడు సిఎం కేసీఆర్ అని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం మండలంలోని ఎల్లంపేట, బీచురాజుపల్లి గ్రామాలతో పాటు మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించుకునే దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఊరూర చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మల ఆటాపాటలతో మహిళలు కోలాటాలు వేస్తూ ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. మాకుల పెద్దచెరువులో గంగాదేవికి పూలు, కుంకుమ, పసుపుతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు బీడుగా ఉన్న భూములు గోదావరి జలాలతో సాగులోకి తెచ్చిన ఘనత సిఎం కేసీఆర్‌దే అన్నారు. మిషన్‌కాకతీయ పథకం పేరుతో చెరువుల్లో పూడిక తీయడంతో తాంబలాలుగా ఉన్న చెరువులు గాబులుగా మారాయన్నారు. రైతులు ఆనందంతో ప్రతి సంవత్సరం మూడు పంటలు పండించి ఆర్థికంగా ఎదిగారన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో ఏనాడైనా వేసవికాలంలో సైతం నీరు వాగులు, వంకలు ఏరులై పారాయా అని అన్నారు. ఇవన్నీ చేసిన కేసీఆర్‌ను ఏనాడు మరువొద్దని వారి వెంట ఉండి రానున్న ఎన్నికల్లో బ్రమ్మరథం పట్టాలని ప్రజలకు హితోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, డిఎస్ రవిచంద్ర, ఎంపిపి గుగులోతు అరుణారాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్, చైర్‌పర్సన్ సింధూరకుమారి, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కమీషనర్ రాజు, సుదర్శన్‌రావు, ఎంపిడివో దన్‌సింగ్, మున్సిపల్ వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ వార్త

# జోరు జోరుగా చెరువుల పండగ

## బోనాల బతుకమ్మలతో మహిళలు

**భీమదేవరపల్లి జూన్ 08 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ధశాబ్ది ఉత్సవాల్లో బాగంగా గురువారం మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయితి ముల్కనూర్ గ్రామ కార్యదర్శి పూర్ణచందర్ రావు, సర్పంచ్ మాడుగుల కొమురయ్య ఆధ్వర్యంలో చెరువుల పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డిఆరడిఎ శ్రీనివాస్ జడ్పిటిసి వంగ రవిలు పాల్గొన్నారు. ముల్కనూర్ పోచమ్మ దేవాలయం నుండి అధిక సఖ్యలో మహిళలు బోనాలు బతుకమ్మలు సాంస్కృతిక కోలాటాలతో గ్రామ చెరువు వరకు కొనసాగింది. అలాగే మాజీ ప్రధాని స్వగ్రామం వంగర సర్పంచ్ ఆలూరు రజిత, గ్రామ కార్యదర్శి గుడికందుల మధు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు స్థానిక ఎమ్మార్వో హరికిషన్, వైస్ ఎంపిపి ఏజ్రా, ఎస్సై వెంకటేశ్వర్లు ముఖ్య అతిదులుగా పాల్గొనా బోనాలు బతుకమ్మ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. మండల పరిధిలో జరిగిన అన్ని వేడుకలకు సర్పంచులు కార్యదర్శులు ఎంపిటిసిలు, మండల అధికారులు పాల్గొన్నారు.



## మండల కేంద్రం నుండి అక్రమ కలప తరలింపు

### చోద్యం చూస్తున్న అటవి శాఖ అధికారులు

### చెట్ల నరికి వేత నిలపాలని గ్రామస్తుల డిమాండ్

**ఎల్కతుర్తి జూన్ 08 (ప్రభాతవార్త):**



ఎల్కతుర్తి మండల కేంద్రం నుండి రాత్రుల్లు పగలు అన్నిరకాల కలప అక్రమంగా కోనసాగుతుందని మండల కేంద్రంలోని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు గ్రీన్ సిటీపేరుతో మొక్కలను పెంచాలని కోట్ల రూపాయలు వెచ్చించి రక్షణ చర్యలు తీసుకుంటుంటే అక్రమార్కులు చెట్లను నరికి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని అంటున్నారు. ఫారెస్ట్ అధాకారులు సంబందిత పోలీసులు నిర్లక్ష్యంతో అర్ధరాత్రుల్లు అక్రమ కలప రవాణ కొనసాగుతుందని అంటున్నారు. అసలే వర్షాకాలం చెట్ల నాటే కార్యక్రమం ఉన్నందున కొందరు గుత్తేదారులు దొంగ చాటున చింత, వేప, దుర్సన్ మొదలగు పెద్ద పెద్ద వృక్షాలను నరికి దొంగ చాటున వివిధ జిల్లాలకు తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

## బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల చేరికలు

**నడికూడ,(ప్రభాతవార్త):**



బడిబాట కార్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు అచ్చ సుదర్శన్ గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరుగుతుంది. ఇప్పటి వరకు 12 కొత్త అడ్మిషన్‌లు అయినట్లు ఆయన తెలిపారు. మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే మెరుగైన విద్యా బోధన చేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం జరుగుతుందని విద్యాయులకు తల్లిదండ్రులకు తెలియజేశారు. వీరితో పాటు ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా చెరువుల పండగ

**నడికూడ,(ప్రభాతవార్త):**

తెలంగాణ ధశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నడికూడ మండలంలోని గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో చెరువుల పండగను నిర్వహించారు.ప్రతి గ్రామంలో చెరువుల వద్ద కట్టమైసమ్మకు పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామాల్లో బోజనాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.నడికూడ మండల కేంద్రంలో సర్పంచ్ ఊర రవిందర్ రావు ఆధ్వర్యంలో చెరువు కట్ట మీద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికంగా పాల్గొని కట్ట మైసమ్మకు బొనాలతో పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం ఏర్పాటు చేసిన బోజనాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## పులిగిల్లలో గడప గడపకు గన్నోజు కార్యక్రమం

**నడికూడ,(ప్రభాతవార్త):**



హన్మకొండ జిల్లా నడికూడ మండలంలోని పులిగిల్ల గ్రామంలో టిడిపి పార్టీ పరకాల నియోజక వర్గం ఇంచార్జ్ గన్నోజు శ్రీనివాసచారి గడప గడపకు గన్నోజు కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలోని సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకున్నారు.తర్వాత గ్రామంలో గడప గడపకు తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చని హామీలను ప్రజలకు వివరించారు.తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి,స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ప్రజలు బద్ది చెప్పాలన్నారు.ప్రశ్నించే గొంతుకగా మీ ఊరికి మీ ఇంటికి వస్తున్నానని ఒక్క సారి ఆదరిస్తే సేవకుడిగా ఉంటానన్నారు. నడికూడ మండల అధ్యక్షుడు దెయ్యాల చంద్రమౌళి, కార్యదర్శి బందెల శివ,పరకాల మండల అధ్యక్షుడు అక్కం ప్రకాశ్,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి సెంటర్‌లో అక్షరాభ్యాసం

**ఎల్కతుర్తి జూన్ 08 (ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని ధామెర గ్రామంలోని అంగన్‌వాడి సెంటర్‌లో మూడు సంత్సరాల పిల్లలకు నిర్వాహకులు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు ఎదుగుదలతో పాటు అక్షరాభ్యాసం అవసరమని విద్యావిధానం అత్యంత ముఖ్యమని అన్నారు. మండల కేంద్రంలోని ప్రతి అంగన్‌వాడి సెంటర్లో తల్లిదండ్రులు తమ పిల్లలను కచ్చితంగా పంపాలని వారికి బలమైన ఆహారంతో పాటు విద్యావిధానం నేర్పిస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు శ్యామల, త్రివేణి, హేమలత, కౌశల్య, రేవతి, ఆయాలు స్వరూప, రమ తదితరులు పాల్గొన్నారు.



## నూతన రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్

**మామునూర్ జూన్ 08 (ప్రభాతవార్త):**



ఖిలా వరంగల్ మండలం 43వ డివిజన్ వినాయక కాలనీలో రోడ్డు నంబర్ మూడులో నూతన సిసి రోడ్ సైడ్ కాలువ పనులను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్. ఖమ్మం హైవే రోడ్డు నుండి సాయి ఓల్డేజ్ వరకు వరకు 42 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజ్ నిర్మాణం పనులకు కొబ్బరికాయ కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ నోముల షణ్ముఖ రెడ్డి, వినాయక కాలనీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వరుణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల రవి, నోముల హనుమాన్ రెడ్డి, సాయి ఓల్డేజ్ హోమ్ నిర్వాహకులు స్థానికులు ఇట్టి కార్యమంలో పాల్గొన్నారు.

## బిజెపి ఎంపి బ్రిజ్ భూషన్‌ను అరెస్టు చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

**మామునూర్ జూన్ 08 (ప్రభాతవార్త):**



వరంగల్ జిల్లా కరీమాబాద్ సిఐటియు ఏరియా కమిటి ఆధ్వర్యంలో నిరసన చేస్తూ రెజ్లర్లకు సంఘీభావ వంగా కేంద్రానికి వ్యతిరేకంగా నినాదా నాలు నిరసనలు చేశారు. వరంగల్ జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి హాజరై మాట్లాడుతూ రెజ్లర్లకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రెజ్లర్లకు ధర్నాలు చేస్తున్నా ఇప్పటికి వరకు న్యాయం జరగలేదని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాగూర్ జోక్యం చేసుకోవాలని అన్నారు. అంతర్జాతీయ క్రీడలకు సిద్ధమౌతున్న తరుణంలో తీవ్ర ఆరోపణలు ఎదురుకుంటున్న నిందుతులు స్వేచ్ఛగా తిరుగుతున్నప్పుడు నిరసలు తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు అన్నారు. విచారణ కమిటి సమర్పించిన నివేదికను కూడా బహిర్గతం చేయలేదని నిందితుడు ఎంపి బ్రిజ్ భూషన్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డబ్ల్యూఎఫ్ఐ ఛీఫ్ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ధళిత మహిళల పట్ల కార్మికుల పట్ల సిఐటియు అండగా ఉంటుందని కేంద్రం ప్రభేత్వంపై నిత్యం పోరాట గళం వినిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు కామ్రెడ్ గున్నాల ప్రభాకర్, మూడేళ్ల ఉంపేందర్, అప్పాజి తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో ఘనంగా చెరువుల పండగ

**హసన్‌పర్తి జూన్ 08 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ధశాబ్ది ఉత్సవాల్లో బాగంగా గురువారం మండల కేంద్రంలోని 66వ డివిజన్‌లో ఘనంగా చెరువుల పండగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల కేంద్రానికి చెందిన బస్టాండ్ నుండి అన్ని కులాల వర్గాల ప్రజలు మహిళలు బోనాలు బతుకమ్మలు సాంస్కృతిక కోలాటాలతో గ్రామ చెరువు వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు పాపిశెట్టి శ్రీధర్, మీసం సురెందర్ రెడ్డి, పిట్టల కుమారస్వామి, చక్రం రాజేశ్వర్ రావు, వల్లాల శ్రీకాంత్ గౌడ్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖరీఫ్ లోపే మల్లన్నగండి కుడికాలువ పనులు పూర్తిచేస్తాం

**- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**

**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 8 (ప్రభాతవార్త) :** మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ గతంలో తనకు అవకాశం ఇచ్చినప్పుడు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మల్లన్న గండి కుడికాలువ దిగువ ప్రాంతంలో గల గ్రామాలకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించేందుకు సీఎం కేసీఆర్ సహకారంతో 29కోట్ల నిధులతో కుడికాలువ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లోపే పనులు పూర్తిచేసి చెరువులు నింపే విధంగా చూస్తానన్నారు. గుడికి అసంపూర్తిగా ఉన్నటువంటి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుల శ్రీలత శ్రీనివాస్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, ముదిరాజు మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, జిల్లా కార్యదర్శి బూర్ల శంకర్, పారిశ్రామిక జిల్లా డైరెక్టర్ నీలరాజు, ముదిరాజ్ మహాసభ యూత్ రాష్ట్ర కార్యదర్శి గోరెంతల యాదగిరి, ఉపసర్పంచ్ కాసాని మల్లయ్య, వార్డుసభ్యుడు రగన్‌రెడ్డి, కొత్తూరు హన్మంతు, పిట్టల రాజేందర్, కుక్కల రాజు, గోనెల అశోక్ పాల్గొన్నారు.

**-బంజరు మాటు పనులు పూర్తి చేస్తా..:** మండలంలోని పామునూరు గ్రామంలో సర్పంచ్ కోతి రేణుక రాములు ఆధ్వర్యంలో చేపట్టిన చెరువు పండుగలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్ళ పూర్తిచేసుకుని పదిలోకి అడుగుపెడుతున్న తరుణంలో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు 21రోజు దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా



చెరువుల పండుగ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామస్తులంతా కట్టమైసమ్మ వద్ద సహపంక్తి భోజనం చేయడం ఒక పండుగ వాతావరణం నెలకొందన్నారు. బంజరు మాటు పనులు పూర్తిచేయడానికి తాను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. పామునూరు గ్రామాన్ని తాను మరిచిపోనని తనకు రాజకీయ జన్మనిచ్చిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్సీ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఇనుగాల రజిత రాజిరెడ్డి, పురు మాని రజాక్‌యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఇను గాల సంపత్‌రెడ్డి, బత్తిని అశోక్ పాల్గొన్నారు.

# అధికఫీజులు వసూలుచేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లా వ్యాప్తంగా అధిక ఫీజులను వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై డీఈవో తక్షణమే చర్యలు తీసుకోవాలని సామాజిక సేవకులు మహ్మద్ యాకూబ్‌పాషా, మహ్మద్ ముజాహిద్ పాషాతో కలిసి జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో మహ్మద్ మన్సూరికి వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అధిక ఫీజుల విషయంలో పిల్లలను బయట నిలబెట్టడం కూర్చోబెట్టడం లాంటి సంఘటనలుకొన్ని ప్రైవేటు పాఠశాలలో జరుగుతున్నాయని, అలాంటి పాఠశాలలను



గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా అన్ని స్కూళ్లలో ఒకేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజులు తీసుకోవాలని దాంతోపాటు స్కూళ్లలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని వసతులు కల్పించాలని అనుభవం కలిగిన డ్రైవర్లతో స్కూల్ బస్సులను నడిపించాలని అధిక ఫీజులను వసూలు చేస్తూ ఇబ్బంది పెడుతూ ప్రైవేటు పాఠశాలలను గుర్తించి తక్షణమే అలాంటి స్కూళ్లపై చర్యలు తీసుకుని అలాంటి స్కూళ్ల అనుమతి రద్దు చేయాలన్నారు. కొత్తగా చేరే పిల్లల దగ్గర అడ్మిషన్ ఫీజు లేకుండా స్కూళ్లలో అడ్మిషన్ చేసుకోవాలని నోట్‌బుక్స్ కొన్ని స్కూళ్లలో వారే స్వయంగా అమ్ముతు అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని, అలాంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా చెరువుల పండుగ



**లింగాలఘణపురం, జూన్ 8 (ప్రభాతవార్త) :** లింగాలఘణపురం మండలంలోని నేలపోగుల గ్రామం, వడిచర్ల, బండ్లగూడెం గ్రామాలలో నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా బోనాలు, బతుకమ్మతో గ్రామస్తులు స్వాగతం పలికి గ్రామ చెరువులో గంగా పూజ నిర్వహించి అనంతరం కట్ట మైసమ్మ గుడివద్ద గ్రామ మహిళలతో కలిసి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అవతరణ నాటికి 55చెరువులు, కుంటలు ఉండగా విడతల వారిగా మిషన్ కాకతీయ పథకం కింద 35చెరువులు సుమారు 10కోట్లకు పైగా ఖర్చుచేసి పునరుద్దరణ చేసుకున్నామని, తద్వారా నేడు 4180ఎకరాల ఆయకట్టుకు సాగుకు చెరువుల ద్వారా నీరు అందిస్తున్నామన్నారు. ఆయకట్టు కింద 10,500టన్నుల ధాన్యం పండిస్తున్నామని, 2014 తరువాత నేడు బెస్త, ముదిరాజ్ సోదరుల జీవనాధార మైన గణనీయంగా 870టన్నుల చేపల ఉత్పత్తి అవుతుందని, ఈరోజు వృత్తిదారుల ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో సబ్సిడీ రుణాలతో పాటుగా పరికరాలను అందిస్తున్నామని, రైతన్న ఆసరాగా నిలబడి మిషన్ కాకతీయ పనులు మన కళ్లముందు కనపడుతున్నాయని, ఇన్ని చేసిన కేసీఆర్‌కు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్‌లు దూసరి గణపతి, కడారి కృష్ణ, కాటం విజయకుమార్‌స్వామి, దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మీ, బోయిని రాజు, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, మార్కెట్ డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులు, బొల్లంపల్లి మహేందర్, వట్టిపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా చెరువుల పండుగ

**రఘునాథపల్లి, జూన్ 8 (ప్రభాతవార్త) :** రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంతోపాటు ఎల్లారెడ్డి గూడెం, కంచనపల్లి, బానాజీపేట, గబ్బెట, నిడిగొండ, ఫతేషాపూర్, ఇబ్రహీంపురం, ఖిలాషాపురం మండలగూడెం, మేకలగట్టు, వెల్ది, అశ్వరావుపల్లి, కోమల్ల గోవర్ధనగిరి, గ్రామాల్లోని చెరువుల వద్ద నిర్వహించబడిన చెరువుల పండుగ సందర్భంగా ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో డీజే పాటలు, డప్పుచప్పుళ్ల మధ్య



మహిళలు బోనాలు, బతుకమ్మలతో కట్టమైసమ్మ గుడివద్దకు చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామ సర్పంచ్‌లు పోకల శివకుమార్, కొయ్యడ మల్లేశ్, ఉత్తెపు ఉమారాణి, సత్యనారాయణ, గవ్వాని విజయ నాగేశ్వర్‌రావు, మడికంటి మధవి మధు, బిర్రు లక్ష్మీ, గొరిగె భాగ్య, రాజు, శ్రీధర్, సురేందర్‌రెడ్డి, అనిత, అయిలమ్మ, హయత్‌అలీ, డిప్యూటీ తహసీల్దార్ గంగామణి గ్రామస్తులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## కుందారంలో కట్టమైసమ్మకు ప్రత్యేకపూజలు చేసిన ఎమ్మెల్యే



**లింగాలఘణపురం, జూన్ 8 (ప్రభాతవార్త) :** మండలంలోని కుందారం ఊరచెరువులో చెరువుల తల్లికి, కట్ట మైసమ్మకు ఎమ్మెల్యేడాక్టర్ టి.రాజయ్య గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరచెరువు కట్టవద్ద నీటిపారుదల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఊరూర చెరువుల పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో చెరువుల పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కుందారం ఊర చెరువులో చెరువుల తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూలు, పండ్లు, పసుపు, కుంకుమ చీరె సారె చెరువుల తల్లికి సమర్పించారు. కార్యక్రమంలో అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

**పాలకుర్తి, జూన్ 8 (ప్రభాతవార్త) :** ఈనెల 10వ తేదీన బీజేపీ ఆధ్వర్యంలో పాలకుర్తి మండలకేంద్రంలో నిర్వహిస్తున్న సంయుక్త మోర్చల సమ్మేళనంను విజయవంతం చేయాలని బీజేపీ ఉమ్మడి వరంగల్‌జిల్లా శిక్షణ తరగతుల కన్వీనర్ దామోదర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ 10న నిర్వహించే ఈ సమావేశానికి నియోజకవర్గంలోని బీజేపీ అనుబంధ విభాగాలైన అన్ని విభాగాల నాయకులు ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖమంత్రి బీఎల్.వర్మ ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, శ్రీమాన్, బీజేపీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, నాయకులు మారం రవికుమార్, నిరంజన్‌రెడ్డి, రామారావు, దుంపల సంపత్, పెనుగొండ సోమేశ్వర్ పాల్గొన్నారు.

## రిజర్వాయర్ల హబ్బుగా నియోజకవర్గం

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 8 (ప్రభాతవార్త) :** డివిజన్‌కేంద్రంలోని రిజర్వాయర్ చెరువుకట్టపై తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నీటిపారుదల శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య ఘన్‌పూర్ చెరువు కట్టవద్ద కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో చెరువుల పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించి రిజర్వాయర్‌లో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూలు, పండ్లు, పసుపు కుంకుమ చీర సారె గంగమ్మ తల్లికి సమర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు విడతలుగా మిషన్ కాకతీయ పనులు చేపట్టి చెరువులు పునరుద్ధరణ చేసి దేవాదుల నీటితో చెరువులు నింపుకోవడంతో చెరువులన్నీ తాంబలంలా కనిపిస్తున్నాయన్నారు. నియోజకవర్గంలో మొత్తం ఎనిమిది రిజర్వాయర్లతో రిజర్వాయర్ల హబ్‌గా మారిందన్నారు. ఈసందర్భంగా చెరువుకట్టపై పూజలు చేసి సహపంక్తి భోజనాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఏసీపీ రఘుచందర్, ఉపసర్పంచ్ నీల ఐలయ్య, ఎంపీటీసీలు సింగపురం దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రవణా నక్షత్రం సందర్భంగా హోమం..

### - స్వామివారి మాస కళ్యాణం



**చిల్పూర్, జూన్ 8 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలంలోని వెంకన్న స్వామి సన్నిధిలో శ్రీ స్వామివారి హోమం కళ్యాణంకు భక్తులు, గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొని కళ్యాణం తిలకించారు. అర్చకులు దేవాలయం మండపంలో శ్రీ స్వామివారి హోమం కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలోఆలయ ఈవో బి.లక్ష్మీ ప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధరనరావు, ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగా చార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయసిబ్బంది రమేష్ పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రవణా నక్షత్రం హోమం మాస కళ్యాణంను పురస్కరించుకుని అన్నదాన దాతలు దాస్యం లావణ్య, అనిల్‌కుమార్, శరత్‌చంద్రిక హైదరాబాద్ బోడుప్పల్ వాస్తవ్యులు అన్నదానం నిర్వహించారు.

పాలకుర్తి వార్త

## ఈనెల 11న జనగామలో కవి సమ్మేళనం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జనగామ జిల్లాలో ఈనెల 11న తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్భంగా కవిసమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 4గంటలకు కలెక్టరేట్ ప్రక్కన ఎన్ఎంఆర్ గార్డెన్స్‌లో తెలంగాణ అస్థిత్వం సాధించిన ప్రగతి అనే అంశంపై కవి సమ్మేళనం ఉంటుందని తెలిపారు. తెలంగాణ అస్థిత్వం, తెలంగాణ సాధించిన ప్రగతి అనే అంశంపైన మాత్రమే కవితలు రాయాలని కవులను కోరారు. రచయిత రాసే కవిత 12లైన్లు మించకుండా ఉండేలా రాయాలని, రాసిన కవిత ప్రతిని ముందస్తుగా ఈనెల 10వ తేదీ శనివారం సాయంత్రం 3గంటలలోపు జనగామ జిల్లా కలెక్టరేట్‌లో గల డీపీఆర్వో కార్యాలయంలో అందచేయాలని కోరారు. ఉర్దూ కవులకు, కవితలకు కూడా అవకాశం ఉందని తెలిపారు. కవి సమ్మేళనంలో చదివిన కవితలు అన్ని కలిపి ఒక సంకలనంగా వేస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన జనగామ జిల్లా పరిధిలోని కవులు కవి సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా ఊరచెరువు పండుగ



**పాలకుర్తి, జూన్ 8 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని అన్ని గ్రామాలలో చెరువుల పండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని మహిళలు బోనాలు, బతుకమ్మలు కోలాటాలను నృత్యాలతో ప్రజలు భారీ సంఖ్యలో చెరువుల వద్దకు వెళ్లి పోచమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రజలు పాల్గొన్నారు.

## మృగశిరకార్తి ప్రారంభం చేపల దుకాణాల ముందు భారులు తీరిన జనం



**నల్లబెల్లి, జూన్ 8, ప్రభాతవార్త**
మృగశిరకార్తి ప్రారంభం రోజు గత కొన్ని వందల సంవత్సరాల నుండి చేపలు భుజించడం తెలంగాణ ప్రాంతంలో ఆనవాయితీగా మారింది. ఈ కార్తిలో చేప కూరను భూజిస్తే, ఆస్తమా, ఊపిరితిత్తుల వ్యాధి నుండి ఉపషమనం పొందవచ్చని నాటి పెద్దల అభిప్రాయం ఈ నేపథ్యంలో గురువారం మృగశిర కార్తి ప్రారంభం కావడంతో మండల కేంద్రంలోని చేపల దుకాణాల ముందు ప్రజలు తండోపతండాలుగా భారులు తీరారు. ఒకరినొకరు కార్తి గురించి మాట్లాడుకుంటూ చేపలను కొనుగోలు చేశారు. ఈ కార్తిలో తప్పకుండా చేపలు తినాలని ముందు తరాల వాళ్లు మనకు దాని ఉపయోగాన్ని తెలియజేశారని దీని కోసం ఆస్తమా, ఊపిరి తిత్తులకు సంబందించిన వ్యాదుల నుండి రక్షించుకునేందుకు సంపూర్ణ ఆరోగ్యం కోసం ఈ చేపలు తినడం జరుగుతుందని పలువురు పేర్కొన్నారు. బత్తిని సోదరులు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా ప్రాంతాలలో చేప మందు ఉచితంగా పంపిణి చేయడం జగమెరిగిన సత్యం కాగా ఇందులో భాగంగా చేపలు ఈ కార్తి మొదటి రోజు సేవించడం ఆనవాయితి అని నాడు పెద్దలు చెప్పిన మాట సంపూర్ణ ఆరోగ్యమైన మూట అని ఈ చేపలు భుజించడం జరుగుతుందని పలువురు పేర్కొన్నారు.

## బీటీ రోడ్డు పనులు ప్రారంభం



**పాలకుర్తి, జూన్ 8 ప్రభాతవార్త :**
మండలంలోని పెద్దతండా(కె) లోని సీత్యా తండా నుంచి మేకలతండా క్రాస్ రోడ్ వరకు నిర్మించే బీటీరోడ్డు పనులను గ్రామ సర్పంచ్ లావుడ్య శాంతి గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆమె చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణంతో సీత్యా తండా నుంచి మేకల తండా వెళ్లేందుకు సులువుగా ఉంటుందని తెలిపారు. ఈ రోడ్డు మంజూరు చేసినందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లలితా దేవేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు డి.యాకూబ్‌నాయక్, కొడకండ్ల మార్కెటన కమిటీ మాజీ డైరెక్టర్ లావుడ్య దేవానాయక్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్‌నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు నీటి సరఫరా బంద్..

**జనగామ టౌన్, జూన్ 8 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలోని కొన్ని ఏరియాలలో నీటిసరఫరా జరగదని మున్సిపల్ కమిషనర్ జె.రజిత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనగామ పట్టణంలో నూతనంగా వేసిన బైపాస్ పైప్‌లైన్ శుభ్రం చేయడం జరుగుతున్న సందర్భంగా ఈనెల 10న(శనివారం) పట్టణంలోని ఇ-సేవా వాటర్ ట్యాంక్ పరిధిలోని ఏరియాలు, గుండ్లగడ్డ వాటర్ ట్యాంక్ పరిధిలోనివి, ధర్మకంచ జడ్పీ స్కూల్ వాటర్ ట్యాంక్ పరిధిలోనివి, హమాలీగడ్డ వాటర్ ట్యాంక్ పరిధిలోనివి, అంబేద్కర్ నగర్ వాటర్ ట్యాంక్‌ప రిధిలోని ఏరియాలలో నీటి సరఫరా జరగదని, పట్టణ ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## తిమ్మరాయినిపహాడ్‌లో అక్షరాభ్యాస కార్యక్రమం

**చెన్నారావుపేట, జూన్ 8, ప్రభాతవార్త**
మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో గురువారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా స్థానిక ఐటిడిఎస్ అదికారుల ఆదేశం మేరకు గ్రామంలోని 1, 2 అంగన్‌వాడి కేంద్రాల ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కోడి మంజుల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాభ్యాసంలో అక్షరాభ్యాసం తొలిమెట్టు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను అంగన్‌వాడి కేంద్రాలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు హంత్‌మేరి, మేరిరాజ్యం, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ ప్రజాగర్జనను జయప్రదం చేయండి




**నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణంలో గురువారం నర్సంపేట సివిల్ సప్లై గోదాము ప్రాంగణం యందు హమాలీ కార్మికుల సమావేశంలో సివిల్ సప్లై రాష్ట్ర అద్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడెంలో జూన్ 11న జరిగే సిపిఐ ప్రజా గర్జనను జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నెల రోజులుగా రాష్ట్రమంతటా ఇంటింటా ప్రకార కార్యక్రమాన్ని నిర్వహించనున్నారన్నారు. అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డె నాగేశ్వరరావు, కే.మల్లయ్య, కే.నర్సింగం, ఎం. మహేందర్, సతీష్, ఐలయ్య, జి.కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లివిగ్రహం ప్రతిష్ఠాపన



**చిల్పూర్, జూన్ 8 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠలో భాగంగా ప్రభుత్వ పాఠశాల దగ్గరలో అందరికి కులదైవం అయినటువంటి పోచమ్మ తల్లి విగ్రహం ప్రతిష్ఠాపన చేశారు. గ్రామాభివృద్ధి బాగుండాలని రైతుల పాడి పంటలు బాగుండాలని సమ్మక్క సారక్క చైర్మన్ మోతె శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఏదునూరి రవీందర్, ఎంపీటీసీ కంకటి రవీందర్, ఉపసర్పంచ్‌కంకటి రాజన్న, బొడ్రాయి కమిటీ చైర్మన్ గంగుల సంపత్‌రెడ్డి, గ్రామ భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## దహన సంస్కారాలకు సహాయం

భూపాలపల్లి, జూన్08, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనికి చెందిన జనరల్ మజ్దూర్ మండల రవీందర్‌రెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో భాదపడుతూ మృతి చెందగా దహన సంస్కారాలకు 5 వేల చెక్‌ను గురువారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ రాజు, ఏఐటియుసి ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి మృతుని కుటుంబ సభ్యులకు అందజేయటం జరిగింది.

## అంగన్‌వాడీ కేంద్రం ఆద్వర్యంలో బడిబాట

భూపాలపల్లి, జూన్08, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 16వ వార్డు సుభాస్‌కాలనీలో గురువారం అంగన్‌వాడీ సెంటర్‌లో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ ఆద్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నప్రాసన, అక్షరాభాస్యం కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు ఉమామహేశ్వరి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ ఆడిటోరియం పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

భూపాలపల్లి, జూన్08, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి సుభాస్‌కాలనీలో రూ.4.50 కోట్లతో నూతనంగా నిర్మించనున్న ఇండోర్ ఏసీ ఆడిటోరియం పనులను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, ఎంపిపి మందల లావణ్య, కౌన్సిలర్లు మేకల రజితమల్లేష్, జక్కం రవికుమార్, మురళీధర్, నాయకులు బిబి చారి, కల్లెపు రఘుపతిరావు, మేకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మత్స్యశాఖ దినోత్సవం

భూపాలపల్లి, జూన్08, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శతాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని మత్స్యశాఖ ఆద్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంకు బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా వివిధ రకాల చేపలతో వండిన వంటకాలను పరిశీలించారు. జిల్లాలోని పలు గ్రామాల ముదిరాజ్ మహిళలకు ప్రత్యేక శిక్షణ అందించి గుర్తింపు సాధించిన వారికి అర్హత పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చిన్న, భారీ నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా చెరువులలో జలకళ సంతరించటంతో మత్స్యశాఖ గణనీయమైన అభివృద్ధి సాధించిందని అన్నారు. చేప పిల్లల పంపిణీ విషయంలో ప్రభుత్వం పూర్తి స్థాయి రాయితీలు అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాడుతుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు నుండి ఇప్పటి వరకు మత్స్యశాఖ సాధించిన ప్రగతిని వివరించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ముదిరాజ్ సంఘం జిల్లా అద్యక్షుడు జోరుక సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఊరూరా చెరువుల పండుగ సంబురాలు

-తుమ్మలచెరువు వద్ద 6గ్రామపంచాయతీల ప్రజల కోలాహలం

-బోనాలు,బతుకమ్మలతో మహిళల సందడి

-హాజరైన భద్రాద్రికొత్తగూడెం ఎస్పీ డాక్టర్ జి వినీత్

అశ్వాపురం,జూన్08,ప్రభాతవార్త.





రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో మండలప్రజలు ఊరూరా చెరువుల పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. మండలంలోని 16గ్రామ పంచాయతీల ప్రజలు వారికి అందుబాటులో వున్న చెరువువద్ద, తుమ్మలచెరువు పంచాయతీ ప్రజలు చెక్‌డ్యాం వద్ద, మొండికుంట, మల్లెలమడుగు, రామచంద్రాపురం, నెల్లిపాకబంజర, ఆనందాపురం, సీతారామపురం గ్రామ పంచాయతీల ప్రజలు కాకతీయుల కాలంనాటి సుప్రసిద్ధ తుమ్మలచెరువు వద్ద ఉత్సవాలు జరుపుకున్నారు. తుమ్మలచెరువు కట్టపైవున్న శ్రీ ఆంజనేయస్వామి, కట్టమైసమ్మకు ఇరిగేషన్ సీఈ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. సాయంత్రం వీఓఏల ఆధ్వర్యంలో బోనాలు చేసి చెరువువద్ద వున్న ముత్యాలమ్మకు నైవేద్యం సమర్పించారు. ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు తుమ్మలచెరువు నీటికి హారతిపట్టి పూజలుచేశారు. అనంతరం మహిళలు బతుకమ్మ ఉయ్యాల పాటలతో నృత్యాలు చేశారు. అనంతరం బతుకమ్మలను తుమ్మల చెరువులో నిమజ్జనం చేశారు. సాయంత్రం ఏడుగంటలకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఆరుగ్రామపంచాయతీల ప్రజలు ఒకేచోట ఉత్సవాలు జరుపుకోవడం చాలా అరుదని, ముఖ్యమంత్రి కేసీఆర్ చెరువులపై ప్రత్యేక దృష్టి సారించడంతో ఇది సాధ్యమైందన్నారు. జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ మాట్లాడుతూ కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమపథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తుమ్మలచెరువు నమ్ముకొని వేలాదిమంది జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీని ప్రజాప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు. శ్రీశివ కామేశ్వరి గ్రూప్స్ చైర్మన్ దోసపాటి పిచ్చేశ్వరరావు ఎస్పీని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరు గ్రామ పంచాయతీల సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ డీఈలు ప్రీనివాస్, రమేష్‌బాబు, రాంబాబు అశ్వాపురం సీఐ చెన్నూరి శ్రీనివాస్ ప్రజలు పాల్గొన్నారు. ఉత్సవాలకు హాజరైన వారందరికి రాత్రివేళ భోజనాలు ఏర్పాటు చేశారు.

# జిల్లా డయాగ్నస్టిక్ సెంటర్‌కు ప్రశంసా పత్రం

- అభినందించిన కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, జూన్ 8 - ప్రభాతవార్త:



కొత్తగూడెం జిల్లా ఆస్పత్రికి అనుబంధంగా ఉన్న తెలంగాణ డయాగ్నస్టిక్స్ టీహబ్ లేబరేటరీని గత నెలలో జాతీయ కేంద్ర లేబరేటరీ నాణ్యతా ప్రమాణాల సంస్థ వారి నుంచి అత్యున్నతమైన ఖచ్చితమైన ప్రమాణాలు పాటిస్తూ లేబరేటరీ పరీక్ష నివేదికలను ప్రజలకు అందిస్తున్నందుకు గాను వారి నుంచి ప్రశంసా పత్రాన్ని, సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా వాటిని ఆవిష్కరించారు. జిల్లా వైద్యాధికారి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, వైద్యాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ లేబరేటరీ నాణ్యతా ప్రమాణాల కేంద్రం నుంచి ఈ పత్రాన్ని మన కొత్తడెం జిల్లా పొందినందుకు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇటువంటి పత్రాన్ని కేవలం ఖచ్చితమైన నివేదికలు అందించే లేబరేటరీలకు మాత్రమే అందించడం జరుగుతుందని అన్నారు.

# మండుటెండల్లోనూ మత్తడిపోస్తున్న చెరువులు

మహబూబాబాద్, జూన్8, ప్రభాతవార్త

గత ప్రభుత్వాల హయాంలో వేసవికాలం వచ్చిందంటే చెరువులు, బావులు ఎండిపోయి కనిపించేవని తెలంగాణ వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయిందని మండుటెండల్లోనూ చెరువులు మత్తడి పోస్తున్నాయని రాష్ట్ర గిరిజన, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిష్ ఫుడ్‌ఫెస్టివల్‌ను జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందు, పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత, ఎమ్మెల్యేలు బానోత్



శంకర్‌నాయక్, హరిప్రియ, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డిలతో కలసి మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సాగునీటి కొరత లేకుండా కాళేశ్వరం తెలంగాణకే తలమానికంగా నిలిచిందన్నారు. జిల్లాలో 11వేల మంది మత్స్య కారుల కటుంబాలకు ప్రత్యేక్షంగా, 35వేల కుటుంబాలకు పరోక్షంగా చేపల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. గిరిజన సంక్షేమ శాఖ నుండి రిజర్వేషన్ అందిస్తామని సబ్సిడి ఇచ్చి మత్స్యకారుల కుటుంబాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈవో రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి నర్మద, సహకార శాఖ అధికారి ఖుర్షిద్, మర్కెటింగ్ అధికారి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, మార్నేని వెంకన్న, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, వార్డు కౌన్సిలర్‌లు, మత్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా చెరువుకట్టలపై ఉత్సవాల వేడుకలు



మహబూబాబాద్ రూరల్, జూన్8, ప్రభాతవార్త

సకల జనులు పోరాడి సాదించుకున్న స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూర్చేలా ఉన్నాయని ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం చైర్మన్ నాయిని రంజిత్ అన్నారు. గురువారం మండలంలోని మల్యాల గ్రామంలో జిల్లాప్రజాపరిషత్ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ పాషా తో కలసి గ్రామసర్పంచ్ ఆవుల కుమారివెంకన్న అధ్యక్షతన చెరువుకట్టపై మహిళలు ఎంతో అందంగా పేర్చిన బతుకమ్మతో ఆనంద ఉత్సవాల నడుమ నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ.. సమైక్యరాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం రైతులకు ఇతర వర్గాల ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రంలో చెరువులన్ని జలకళతోపాటు రైతులకు పంటలు పండుతున్నాయని ఇలాంటి తరుణంలో మరోసారి రైతులు, ప్రజలు ఇలాంటి ప్రభుత్వానికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి హరిప్రసాద్, గ్రామపంచాయతీ కార్యదర్శి సుందర్‌నాయక్, నీటిపారుదల శాఖ అధికారులు, రైతులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఊరూర చెరువుల పండగ



కురవి, జూన్8, ప్రభాతవార్త

రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని మొద్గులగూడెం గ్రామంలో ఊరూర చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరు బతుకమ్మలతో ఊరేగింపుగా చెరువకట్ట వద్దకు వెళ్లి బతుకమ్మను ఆడి నీటిలో వదిలేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేసి తిరుగుపయనమయ్యారు.

## రైతుల ధాన్యం బిల్లులను వెంటనే చెల్లించాలి

నేలకొండపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:

యాసంగిలో రైతులు సాగు చేసిన ధాన్యం బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్దానిక విలేకరులతో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వార ధాన్యం కొనుగోలు చేసి నెలలు గడుస్తున్నా నేటికి బిల్లులు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. బిల్లుల చెల్లింపులలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాని ఆయన ఆరోపించారు. బిల్లులను రైతులకు సకాలంలో చెలించలేని ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో సంబరాలు జరపడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల బిల్లుల చెల్లింపులను జరిపి, రైతుల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని ఆయన కోరారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి



మహబూబాబాద్, జూన్8, ప్రభాతవార్త

రైతులకు నాణ్యమైన ప్రభుత్వ అనుమతి ఉన్న కంపెనీల విత్తనాలను మాత్రమే విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి వి.రాజనరేందర్, మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డిలు అన్నారు. గురువారం పట్టణంలోని అమ్మ అగ్రిమాల్, తెలంగాణ ఆగ్రోఏజెన్సీస్, శ్రీసాయి సీడ్స్, కిసాన్‌అగ్రిమాల్ విత్తన దుఖాణాలను సంయుక్తంగా తనిఖీలు చేశారు. విత్తన లైసెన్స్, కంపెనీల ఇన్వాయిస్‌లు, లాట్‌నెంబర్లు, పిసిలు, స్టాక్ రిజిస్టర్‌లు పరిశీలించారు. విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేయెద్దన్నారు. అనుమతిలేని విత్తనాలను గ్రామాల్లోకి తీసుకొచ్చే మోసగాళ్లను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులు వ్యవసాయ శాఖ జారీచేసిన విత్తన లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే బిల్లుతో కొనుగోలు చేయాలని తెలిపారు.

## లక్ష్మణ్ పామర్‌కు గిన్నిస్‌బుక్ అవార్డు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్8, ప్రభాతవార్త



రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా మహబూబాబాద్‌కు చెందిన లక్ష్మణ్‌పామర్ గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ అందుకున్నాడు. లాంగెస్ట్ మారతాన్ మ్యాథమెటిక్స్‌లో 72గంటల 52నిమిషాల 48సెకన్ల పాటు ఉపన్యాసం ఇచ్చినందుకు గాను అవార్డు లభించిందన్నారు. గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గర్వకారణంగా ఉందని లక్ష్మణ్‌పామర్ అన్నారు.

## సర్దార్ పాపన్న విగ్రహావిష్కరణ

బయ్యారం జూన్ 8 ప్రభాతవార్త

తమ అరాధ్యదైవమైన సర్ధార్‌పాపన్న గౌడ్ విగ్రహన్ని శుక్రవారం గౌడ కులస్తులు కులపెద్దలుకలిసి విగ్రహవిష్కరణ చేశారు. బయ్యారం మండల కేంద్రంలోని సంతరోడ్డులో గౌడకులస్తులు తమ కొంతఖర్చులతోనే ఈవిగ్రహన్ని ఏర్పాటు చేశారు. బయ్యారం మండల కేంద్రానికి చెందిన గౌడకులస్తులు ముందుకు వచ్చి విరాళాలు ఇచ్చి తమ అరాధ్యదైవమైన పాపన్న విగ్రహనికి అయ్యే మొత్తం ఖర్చును దాతలు భరించారు. ఈవిగ్రహవిష్కరణలోగౌడ సంఘ నాయకులు ఉమ్మగాని సత్యం, మండారాజన్న, బస్వవెంకటేశ్వర్లు, కత్తిరమేష్, గండు వెంకన్న, కొత్తవినయ్, మండారవి, బస్వ విశ్వనాదం, బస్వ శ్రీను, మోడం సారయ్య, కందునూరి పూర్ణయ్య. జంపన్న, రమేష్, గౌడసంఘం కమిటి తదితరులు ఉన్నారు. విగ్రహవిష్కరణ అనంతరం విగ్రహనికి మహిళలు పూజలు చేసి మొక్కుకున్నారు అక్కడి నుండి గౌడ కులస్తులు బారి ప్రదర్శన తో తమ కులదైవమైన కాటమైయ వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించు కున్నారు అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టారు.

## నూతన వధూవరలను ఆశీర్వదించిన కందాళ

నేలకొండపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:

రాజేశ్వరపురం ఎంపిటిసి జటంగి చంద్రమ్మ, వెంకన్న దంపతుల కుమారుడి వివాహ వేడుకలను హజరైన శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి నూతన వధూవరులు అనీల్‌కుమార్, శ్రీలతలను ఆశీర్వదించారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పిఆర్‌సి కమీషన్‌ను ఏర్పాటు చేయాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్8, ప్రభాతవార్త

పిఆర్‌సి కమీషన్‌ను వెంటనే వేసి వీలైనంత త్వరగా నూతన పిఆర్‌సిని అమలుచేయాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సంఘం జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అధ్యక్షతన జిల్లాకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిత్యవసర సరకులైన బియ్యం, పప్పులు, నూనెలు, కూరగాయలు, పెట్రోల్, కరెంట్ ధరలు పెరిగినందున వాటికి అనుగుణంగా జీతాలు పెంచాలని అప్పుడే ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలను ఇచ్చి బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. వేసవి సెలవుల్లో మన ఊరు-మన బడి కార్యక్రమానికి ఎంపికైన పాఠశాల ఉపాధ్యాయులు హెడ్‌క్వార్టర్స్ వదిలి వెళ్లకూడదని ఉత్తర్వులు ఇచ్చి వారి సేవలను వేసవిలో వినియోగించుకున్నారన్నారు. ఈ నెల 12న పాఠశాలలు ప్రారంభమవుతున్నందున స్కావెంజర్‌లను వెంటనే నియమించాలన్నారు. కొత్తగా ప్రకటించిన ఎండిఎం మెనూకు అనుగుణంగా కుకింగ్ కాస్ట్‌ను పెంచి ఏజెన్సీలకు న్యాయం చేయాలని, మధ్యాహ్న భోజన బియ్యాన్ని పాఠశాల పాయింట్‌కు చేరవేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సోమ విష్ణువర్ధన్, మండల అధ్యక్షుడు రాచకొండ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, కొడూరి శ్రీనివాస్, మురళి పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



మహబూబాబాద్ రూరల్, జూన్8, ప్రభాతవార్త

మండలంలోని జంగిలిగొండ గ్రామశివారు రోటిబండ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి గురువారం ఎంపిటిసి కొండపల్లి రాంచంద్రమ్మ, టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావులు తండా వాసులతో కలసి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం రాంచందర్‌రావు మాట్లాడుతూ.. గతంలో తాను సర్పంచ్‌గా ఉన్నప్పుడు తండావాసులకు ఇళ్ల నిర్మాణంతోపాటు మంచినీటి సౌకర్యం, తండాకు రోడ్ల నిర్మాణం, పాఠశాలలు ఇలా అనేక పనులు చేపట్టడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున ఎంపిటిసిగా రాంచంద్రమ్మను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ల సోమయ్య, బానోతన లక్‌పతి, అజ్మీర చక్రు, బానోత్ హరికిషన్, అజ్మీర దేవ్‌సింగ్, కీమా, కిషన్, సత్యం, రాము, సరోజ, నారాయణ పాల్గొన్నారు.

## 14నుండి పది సప్లమెంటరీ పరీక్షలు

మహబూబాబాద్, జూన్8, ప్రభాతవార్త

ఈ నెల 14నుండి 22వరకు పదొవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు గురువారం పెర్కొన్నారు. పరీక్షలు ఉదయం 9.30గంటల నుండి 12.30గంటల వరకు ఉంటాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్‌లను డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ పోర్టల్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. 19వ తేదీన జనరల్ సైన్స్ పరీక్ష రోజున ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.50గంటల వరకు ఉంటుందని తెలిపారు.. ఇతర వివరాలకు ఎసిజిఈ మందుల శ్రీరాములను చరవాణి ద్వారా సంప్రదించాలన్నారు.

# చెరువులకు కేసిఆర్ పాలనలో గుర్తింపు

- ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్

-ఊరూర ఉత్సవంగా

చెరువుల పండుగ

నెల్లికుదురు, జూన్ 8, ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత మహనీయుడు ముఖ్యమంత్రి కేసిఆర్ భూగర్భ జలాల పెంపుకోసం, రైతాంగానికి నీటి పారుదలతో వ్యవసాగును పెంచేందుకూగాను మిషన్ కాకతీయ పేరుతో చెరువుల్లో పూడికలు తీయించి, చెరువులకు వైభవం తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. గురువారం మండల కేంద్రంలోని నెల్లికుదురు, రామన్నగూడెం గ్రామాల సంయుక్త చెరువు పెద్దచెర్వు వద్ద తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా ఏర్పాటు చేసిన చెరువుల పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్, డాక్టర్ సీతామహాలక్ష్మి దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ఊరూర చెరువుల పండుగ కార్యక్రమాన్ని అయా గ్రామాల సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, అయా గ్రామాలకు నియామకం చేసిన ఇంచార్జీ అధికారుల అధ్వర్యంలో అంగరంగ వైభోవంగా దప్పు, చప్పులు, డీజే సౌండ్స్, నృత్యాలు, బతుకమ్మ ఆట, భోనాలు, కోలాటలతో మహిళలు అయా గ్రామపంచాయతీల నుండి ర్యాలీగా చెరువుల వద్దకు చెరువుల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక భోజనాలతో సందడి నెలకొంది. అయా గ్రామాల వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు, జడ్పిటీసి మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, కాశమల్ల పద్మ, బిక్కు నాయక్, బీముడు, శ్రీనివాస్, బొమ్మెర అశోక్, నరేష్, వెలిశాల లక్ష్మి దేవేందర్‌రెడ్డి, బొల్లెపల్లి శ్రీనివాస్, కాలేరు శ్రీవేణి, ఎల్లూరి ఉప్పలయ్య, దొనికెన జ్యోతిశ్రీనివాస్, చిర్ర లక్ష్మజనార్దన్‌రెడ్డి, జయమాన్‌సింగ్, ఉబ్బని అనీల్, కొమ్ము అనీల్, వరుపాటి రుక్మిణి వెంకట్‌రెడ్డి, ఎంపిటీసిల పోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, నెల్లికుదురు ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్‌తోపాటు పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ప్రజాప్రతినిధులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## చెరువుల ప్రాధాన్యత కేసిఆర్‌కే దక్కుతుంది : ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి

నర్సింహులపేట, జూన్ 8, ప్రభాతవార్త

గతంలో ఎత్తుపల్లాలుగా ఉన్న చెరువులను తాంబాలాలుగా మార్చి, చెరువులకు ప్రాధాన్యత ఇచ్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి అన్నారు. గురువారం పునరుద్ధరింపపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాల సర్పంచ్‌లు మేర్గు శంకర్‌గౌడ్, జొన్నలగడ్డ యాదలక్ష్మి, బోడకుంట్ల నర్సయ్య, బాదావత్ సరోజ, గుగులోతు సుదారి, వేముల రజితరెడ్డి, ఎంపిటీసిలు పాతూరి మధు,





మండలంలో దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమానికి గోపతండా శివారు గుండ్లతండ చెరువు వద్ద ఏర్పాటు చేసిన చెరువుల పండుగ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ....గత ఉమ్మడి రాష్ట్రంలో చెరువులు కుంటలు నీరు లేక బీడు పడ్డాయని, అలాంటి చెరువుల కేసిఆర్ ప్రత్యేక చొరువ మిషన్ కాకతీయతో చెరువులు ఉపసర్పంచ్‌లు సహదేవ్ నెహ్రూ, ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి, తహశీల్దార్ వివేక్, ఏపిఓ భూపాల్‌రెడ్డి, ఎంపిఓ సోంమ్లా నాయక్, అర్జున్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు మద్ది వినోద్‌కుమార్, సాత్విక్, సాగర్, మురళి, సాయి క్రిష్ణ, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తిలో.....**

ఇనుగుర్తి ః ఎన్నడో పూడిపోయిన చెరువులను వెలికితీసి, మిషన్‌కాకతీయ పేరుతో చెరువుల పునర్దురణ చేసి, లోతైనా చెరువులను నీటితో నింపి జలకళ తీసుకొచ్చిన మహానేత ముఖ్యమంత్రి కేసిఆర్ అని ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సతామహాలక్ష్మి అన్నారు. గురువారం ఊరూర చెరువుల పండుగలో బాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాగ చెరువుల పండుగను పురస్కరించి అయా గ్రామాల్లో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, అయా గ్రామాలకు నియామకం చేసిన ఇంచార్జీ అధికారుల అధ్వర్యంలో అంగరంగ వైభోవంగా దప్పు, చప్పులు, డీజే సౌండ్స్, నృత్యాలు, బతుకమ్మ ఆట, భోనాలు, కోలాటలతో మహిళలు అయా గ్రామపంచాయతీల నుండి ర్యాలీగా చెరువుల వద్దకు చెరువుల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక భోజనాలతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో అయా గ్రామాల సర్పంచ్‌లు గాయపు జయపాల్‌రెడ్డి, చీకటి ప్రవీణ్, అయా గ్రామాల ఉపసర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల ఇంచ్ఛాజ్లు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరిట....ప్రజల సొమ్మును దుర్వినియోగం

నెల్లికుదురు, జూన్ 8, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం కేసిఆర్ నాయకత్వంలో ఏం సాధించిందని దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారని మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటే చేసిన దనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని కేసిఆర్ దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారా..! దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజల సొమ్మును తెలంగాణ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని, దీనికి ఖర్చుపెట్టే దబ్బులతో రైతులకు రుణమాఫీ, దళితులకు భూమి, గ్రామాల్లో, తండాల్లో సిసిరోడ్లు, పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులు ఇవ్వవచ్చుకదా అని తెలంగాణ ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు. ప్రజల్లో కేసిఆర్ ప్రభుత్వం మీద పెరుగుతున్న వ్యతిరేఖతను కప్పివుచ్చుకోవడానికే ఊరూర వివిద కార్యక్రమాలతో భోజనాలను పెడ్తున్నామని మరో గారిడి చేస్తున్నారని, ఈ గారిడి దబ్బులు కూడ ప్రజలవే అన్న విషయం ప్రజలకు అర్థమౌతుందని, కేసిఆర్ ఎన్ని కుయ్యుక్తులు చేసినా రాబోవు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి, కేసిఆర్‌కు గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, ఓబిసి మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, వార్డు సభ్యులు బత్తిని మల్లయ్య, రంగస్వామి, అరుణరవి, నాయకులు గడ్డం అరుణ్‌కుమార్, ఎచ్ మల్లేష్, ఆకుల నాగయ్య, గుగులోతు వెంకట్రాములు, కె శంకర్, మామిడాల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్మాలలో ఫిష్‌ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు గురువారం ప్రారంభించారు. గ్రామం నుండి బోనాలు, బతుకమ్మలతో నర్మాల ఎగువ మానేరు వరకు ఊరేగింపుగా తరలివెళ్లారు. అనంతరం ఎగువ మానేరు కట్ట మైసమ్మ వద్ద ఫిష్ ఫుడ్‌ఫెస్టివల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు, ఎంపిటీసీ బాలమణి, శోభారాణి పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఏసిబి వలలో అసిస్టెంట్ లేబర్ అఫీసర్

తొర్రూరు రూరల్, జూన్8, ప్రభాతవార్త



డివిజన్‌కేంద్రంలోని కార్మికశాఖలో లేబర్‌కార్డు కొరకు చిన్నగూడూరు మండలం బావోజీగూడెంకు చెందిన ధరంసోత్ నరేష్‌కు సంబందించిన లేబర్‌కార్డు మరణ ప్రయోజనం మంజూరు కోసం తొర్రూరు అసిస్టెంట్ లేబర్ అధికారి పొల్లం సుమతి రూ. 20వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హాండెడ్‌గా ఏసిబి అధికారులు, ఏసిబి డిఎస్పి సుదర్శన్, ఇన్‌స్పెక్టర్, శ్యాంసుందర్, రవిలు పట్టుకున్నారు. అవినీతి అధికారిని పట్టుకోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అవినీతికి పాల్పడితే ఇబ్బందులు తప్పవు

తొర్రూరు రూరల్, జూన్8, ప్రభాతవార్త



అవినీతికి పాల్పడిన ఏ అధికారికైనా ఏదో ఒకరోజు గుణపాఠం తప్పదని కార్మిక సంఘాల నేతలు కొత్తపల్లి రవి, పెరుమాండ్ల బాబుగౌడ్, కంచ వెంకన్న, గట్టు శ్రీమన్నారాయణలు అన్నారు. గురువారం లేబర్ ఆఫీసర్ అవినీతిలో అరెస్ట్ అయిన నేపథ్యంలో వారు మాట్లాడుతూ.. గత 8సంవత్సరాల నుండి లేబర్‌శాఖను భ్రష్టుపట్టిస్తుందని అన్నారు. అనేకసార్లు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించినా కార్మికశాఖలో చలనం లేదన్నారు. అవినీతికిపాల్పడుతున్న సుమతికి ఇలాంటి పనిష్‌మెంట్ జరుగాల్సిందేనని అన్నారు. తొర్రూరు వచ్చే లేబర్ అధికారులు ఎవరైనా చట్టాల పరిధిలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండే వారిని పంపించాలని ఉన్నతాధికారులకు కార్మికసంఘాల తరుపున కోరుతున్నామన్నారు.

## నాణ్యమైన బొగ్గుతో ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి

- సింగరేణి డైరెక్టర్లు ఎన్‌వికె శ్రీనివాస్, వెంకటేశ్వర్లు

గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



నాణ్యమైన బొగ్గుతో ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ వెంకటేశ్వర్లు సూచించారు. ఈ మేరకు వారు గురువారం ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్‌తో కలిసి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3, ఆర్జీ 1లోని ఓసిపి 5 పని స్థలాలను పరిశీలించారు. ముందుగా సర్వే మ్యాప్ ద్వారా పని స్థలాలను పరిశీలించి, ఓసిపి 3, ఓసిపి 5 ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు అడిగి తెలుసుకొని రాబోయే రోజుల్లో డిమాండ్‌కు తగ్గట్లుగా బొగ్గు ఉత్పత్తికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వ్యూపాయింట్ ద్వారా ఓసిపి 3 పని స్థలాలను పరిశీలించారు. ఈ సమావేశంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఓసిపి 5 ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, ఓసిపి 3 మేనేజర్ డి.రమేష్, ఓసిపి 3 సర్వే అధికారి నర్సింగ రావు, ఓసిపి 5 సర్వే అధికారి అలీ, సీనియర్ సెక్యూరిటీ అధికారులు పివి.రమణ, వీరారెడ్డి తదితరులున్నారు.

# ఊరూరా చెరువుల పండుగ సందడి



**గూడూరు, జూన్ 8, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని ప్రతి గ్రామంలో చెరువుల పండుగ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించగా గ్రామగ్రామాన సందడి నెలకొంది. బోనాలు, బతుకమ్మ పండుగలు ముందుగానే వచ్చాయా అనే విధంగా దాదాపు అన్ని గ్రామాల్లో మహిళలు గురువారం బోనాలు, బతుకమ్మలతో చెరువుల వద్దకు చేరుకొని సంబురాల్లో పాల్గొన్నారు. కట్ట మైసమ్మ తల్లులకు పూజలు నిర్వహించి మంచిగా కాలం కావాలని మొక్కుకున్నారు. గూడూరు మండల కేంద్రంలోని బొమ్మాయికుంట కట్ట వద్ద ఏర్పాటు చేసిన చెరువుల పండుగకు అధికారులు, ప్రజాప్రతినిధులు బతుకమ్మలతో హాజరయ్యారు. కోడిచెరువు కట్టపై కూడా ఆయకట్టు రైతుల ఆధ్వర్యంలో కట్టమైసమ్మ పూజలు నిర్వహించారు. గూడూరులో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, సర్పంచ్ రమేష్‌నాయక్, ఎంపిటిసి సభ్యులు కత్తి స్వామి, నూకల రాధికతో పాటు పలువురు బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

**సందడి చేసిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్..**

గూడూరు మండలంలో గురువారం నిర్వహించిన చెరువుల పండుగ సంబురాల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కూడా పాల్గొని సందడి చేసారు. ఈమేరకు గూడూరులోని బొమ్మాయికుంట చెరువు పండుగతో పాటు మండలంలోని నాయకపల్లి, తీగలవేణి గ్రామాలలో నిర్వహించిన చెరువుల పండుగలో ఎమ్మెల్యే పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొని వ్యవసాయరంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత గురించి వివరించారు.

## ఘనంగా విగ్రహాల ప్రతిష్ట వేడుక



**గూడూరు, జూన్ 8, ప్రభాతవార్త**

పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతంలో అక్కడి యాదవుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బీరన్న గుడిలో దేవతల విగ్రహాల ప్రతిష్టాపనోత్సవం గురువారం ఘనంగా జరిగింది. మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రతిష్టాపనోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు, హోమాలు కొనసాగించారు. ప్రతిష్టవేడుకకు అవసరమైన అన్ని కార్యక్రమాలను నిర్వహించి గురువారం ఉదయం బీరన్న దేవుడు, అక్క మహంకాళీ దేవతల విగ్రహాలను వేదమంత్రోచ్ఛారణల మధ్య ప్రతిష్టించారు. పెద్దెత్తున పాల్గొన్న భక్తుల జయజయధ్వానాల మధ్య ప్రతిష్ట వేడుక కన్నుల పండుగగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కుండె కిషన్, కోరె పాపయ్య, పెద్దగొల్ల మండల కొమురయ్య, సారగొల్ల మంగ చేరాలు, కమిటీ సభ్యులు మండల శ్రీనివాస్, దూడె మల్లయ్య, కోరె కొమురయ్య, దయ్యాల ఉపేందర్, మండల మల్లేష్, మంగ కొమురయ్య పాల్గొన్నారు.

## అకిట్స్‌లో చక్రవ్యూహం సినిమా టీం సందడి





**సుజాతనగర్, జూన్ 8 - ప్రభాతవార్త:**

మండలంలోని వేపలగడ్డలో ఉన్న అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో చక్రవ్యూహం సినిమా టీం సందడి చేశారు. ఈ కాలేజీలో చదివిన పూర్వ విద్యార్థి, చిత్రం హీరో వివేక్ త్రివేది మాట్లాడుతూ... తాను ఇదే కాలేజీలో చదువుకోవడం గర్వకారణంగా ఉందని అన్నారు. యాజమాన్యం, అధ్యాపకులు ప్రోత్సాహం తన ఎదుగుదలకు ఎంతగానో దోహదపడ్డాయని అన్నారు. కొత్తగూడెం బిడ్డనని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా హీరోను సన్మానించారు. కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ వి.సీతారాం ప్రసాద్, ఏవో శ్రీకాంత్, సాంబశివరావు, హెచ్‌వోడీలు బాబురావు, ఉపేందర్, మునీర్, కృష్ణమోహన్, రవికిరణ్, లక్‌పతిలు పాల్గొన్నారు.

## ఘనంగా చెరువుల పండుగ

**జూలూరుపాడు, జూన్ 8 - ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గురువారం సాయంత్రం చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు బతుకమ్మలతో డీజే చప్పుళ్లకు స్టెప్పులేస్తూ చెరువుల వద్దకు చేరుకున్నారు. పంచాయతీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో చెరువుల పండుగను నిర్వహించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ప్రత్యేక ఇంచార్జ్ సీఐ రాయల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



## బేకరి యజమానిపై దాడి

### - ముగ్గురిపై కేసు నమోదు

**పాల్వంచ క్రైం, జూన్ 8 - ప్రభాతవార్త:**

కార్మిక ప్రాంతమైన రామవరం ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు కలిసి నవభారత్‌కు వచ్చారు. ప్రధాన కూడలి వద్ద నుంచి బ్రదర్స్ బేకరికి కేక్ తీసుకునేందుకు వెళ్లి యజమానితో వాగ్వాదానికి దిగారు. ఈ నేపథ్యంలోనే వారందరూ ముకుమ్మడిగా యజమానిపై భౌతిక దాడి చేశారు. జాతీయ రహదారిపై వీరంగం సృష్టించారు. స్థానిక సమాచారం మేరకు పాల్వంచ పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అల్లరిమూకలను అదుపులోకి తీసుకున్నారు. బేకరీ యజమానిపై దాడికి పాల్పడినందుకు ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై నరేష్ తెలిపారు. నిందితుల్లో చుంచుపల్లి మండలం బదావత్ తండాకు చెందిన ఓ యువకుడు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ముగ్గురిపై కేసు నమోదైంది. వారిలో శ్రీకాంత్, బబ్లూ, మరొకరు ఉన్నారు. బేకరీ యజమాని జ్యోతి మనోహర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ఊరూరా చెరువుల బతుకమ్మల పండుగ

**ఆళ్లపల్లి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం అంగరంగ వైభవంగా చెరువుల బతుకమ్మల పండుగ మిషన్ కాకతీయ డిఈ వెంకటేశ్వరరావు, ఏఈ దుర్గాప్రసాద్, ఎమ్మార్వో సాదియా సుల్తానా, ఎంపీడీఓ రామారావు, జడ్పిటిసి కొమరం హనుమంతు, ఎంపీపీ మంజు భార్గవి ఆధ్వర్యంలో ఊరూరా చెరువుల బతుకమ్మల పండుగ మండలంలోని ఆడబిడ్డలు పాల్గొని బోనాలతో బతుకమ్మలతో అంగరంగ వైభవంగా డప్పుసప్పుల మధ్య వాయిద్యాలతో చెరువులు గట్టుకు చేరుకొని కట్టమైసమ్మకు బోనాల సమర్పించి వారి ఆటపాటలతో ఆడి తెలంగాణ బతుకమ్మ పండుగ అంటే ఏంటో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బతుకమ్మ ఆడిన ఆడిన ఆడబిడ్డలకు, గ్రామస్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా బతుకమ్మల పండుగ మండల కేంద్రంలో అన్ని గ్రామాల చెరువుల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పాయం నరసింహారావు, మండల రైతు బంధు సమన్వయ అధ్యక్షుడు కొమరం వెంకన్న, గ్రామపంచాయతీ సర్పంచులు, వివిధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీదేవిపేటలో ముదిరాజుల చెరువుల పండుగ



**వెంకటాపూర్, జూన్ 8, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని లక్ష్మీదేవిపేట, నర్సింగాపూర్, లక్ష్మీపురం గ్రామాలలో గురువారం ముదిరాజులు, మహిళలు చెరువుల పండుగ నిర్వహించారు. ముదిరాజు మహిళలు బోనాలు తీసుకొని డీజే సౌండ్స్ పాటలతో మారేడు గొండ చెరువు సమీపంలోని పెద్దమ్మ గుడి వద్దకు చేరుకొని బ్రతుకమ్మ ఆడి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టు కుమారస్వామి, మత్స్య సహకార సంఘం చైర్మన్ సాద శంకర్, వైస్ చైర్మన్ గోండ సారంగం, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, డైరెక్టర్లు ఎంబటి సదయ్య, గాజవేని రమేష్, ఎదుల రజాకర్, గొడుగు సదయ్య, నరెడ్ల మధూకర్ మహిళా అధ్యక్షురాలు ఎంబటి మమత, ఉపాధ్యక్షురాలు గుండ్ల మల్లేశ్వరి, కార్యదర్శి మామిండ్ల మేఘన, డైరెక్టర్లు జోడు సూరక్క, జోడు సమ్మక్క, పంజవేని స్వరూప, దయ్యాల సోమలక్ష్మీ కృ, గుండ్ల సాధన, ఏదుల సాహితి తదితరులు పాల్గొనగా ఎంపీటీసీలు షఠి లక్ష్మీ, బానోతు భాస్కర్, ముదిరాజులు సుమారు 300 మంది పాల్గొన్నారు. కాగా నర్సింగాపూర్ గ్రామంలో చైర్మన్ సాద శంకర్, ఆధ్వర్యంలో సర్పంచ్ పోలం లక్ష్మయ్య పాల్గొన్న మహిళలు బ్రతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో సాద మానస, సాద శారద, పల్లెవేన సమ్మక్క, సాద శ్యామల, పల్లెవేన కళ్యాణి, గోస్కుల లక్ష్మీ పాల్గొన్నారు.

# రాష్ట్రం ఏర్పడ్డాక మత్స్యకారులకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు

## మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఫుడ్‌ఫెస్టివల్

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మత్స్యశాఖ ద్వారా మత్స్యకారులకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా చెరువుల పండుగ ఉత్సవాల్లో మృగశిర కార్తె సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యశాఖ ద్వారా ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా జనగామ జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపల ఫుడ్ ఫెస్ట్‌ను స్థానిక ఎంఎస్‌ఆర్ గార్డెన్స్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ పండుగ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, మత్స్యసహకార సంఘాల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా మంత్రి దయాకర్‌రావు కేక్‌కట్ చేసి ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా చేపలతో వండిన వివిధ రకాల ఆహార పదార్థాల ప్రదర్శనను మంత్రి తిలకించారు. కొన్ని చేపల ఆహార పదార్థాలను రుచి చూశారు. అనంతరం మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ మృగశిర కార్తె సందర్భంగా రాష్ట్రంలో మత్స్యశాఖ ద్వారా ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం హర్షదాయకం అన్నారు. అత్యంత ఆరోగ్యకరమైన, బలవర్ధకమైన మాంసం ఆహారం చేపలు అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక మత్స్యశాఖ ద్వారా మత్స్యకారులకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. జనగామ జిల్లాలో 732చెరువులు, జలశయాలలో 12కోట్ల 28లక్షల 78వేల చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు. ఇందుకు గాను 7కోట్ల 71లక్షల58వేలు ఖర్చు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు చెరవుల పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని, గత 20సంవత్సరాల క్రితం ఈ సాంప్రదాయాలను మన పూర్వీకులు నిర్వహించే వారని, ఇప్పుడు సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్పవిషయం అన్నారు.

### అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందున్న రాష్ట్రం..: ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందుకు వెళ్లుతుందని సాగునీరు ద్వారా చెరువులు, కుంటలు జలకళతో నిండాయని తద్వారా చెరువులపై ఆధారపడిన అందరు బాగుండాలనే ఉద్దేశంతో చెరువుల పండుగ నిర్వహించడం జరుగుతుందని చేపలు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు పండుగ వాతావరణంలో చెరువుల పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

### మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు..: కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో గురువారం చెరువుల పండుగను జరుపుకుంటున్నామని, గతంలో ఎండాకాలం, వానకాలంలో గ్రౌండ్ వాటరన ఉండేవి కావని, మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాల వల్ల గ్రౌండ్ వాటర్ పెరిగాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికోసం సొసైటీ ద్వారా రుణాల మంజూరు, చేప పిల్లల పంపిణీ, చేపల అమ్మకాలకు మొబైల్ వాహనాల సదుపాయం తదితర కార్యక్రమాలు చేపడుతూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కార్యక్రమానికి ముందుగా ముఖ్యఅతిథులు స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్, మత్స్యశాఖ జిల్లా అధికారి బానోతు నాగులు, మత్స్యశాఖ సొసైటీ బుస్సా మల్లేశం, నీల గట్టయ్య స్థానిక ప్రజాప్రతినిదులు, జిల్లాస్థాయి అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## చెరువుల పండగలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఎల్కతుర్తి జూన్ 08 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ధశాబ్ది ఉత్సవాల్లో బాగంగా గురువారం మండల కేంద్రంలోని ధామెర చింతలపల్లి గ్రామాల్లో నిర్వహించిన చెరువు పండగ వేడుకలకు హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబు, జడ్పి ఛైర్మన్ మారెపల్లి సుధీర్ కుమార్‌లు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కట్ట మైసమ్మ మడేలమ్మ గుడులను దర్శించి అనంతరం అధిక సంఖ్యలో మహిళలు బోనాలు బతుకమ్మలు సాంస్కృతిక కోలాటాలతో గ్రామ చెరువు వరకు కొనసాగించారు. అన్ని కులాల వర్గాల ప్రజలు అన్ని జాతుల ప్రజలు ఉత్సాహంతో పాల్గొని దశాబ్ది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల స్వప్న, సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై పరమేశ్, చింతలపల్లి సర్పంచ్ కుడితాడి అనిత రాజు, దామెర సర్పంచ్ చల్ల రవిందర్ రెడ్డి, ఎంపిటిసి రజిని వెంకన్న, ఆదాం, బోంకూరి రవిందర్, అంగన్‌వాడి టీచర్లు అశా వర్కర్లు ఎఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.



## చేపల పండుగకు జనం ఏరి

### మంత్రి యంపి ఇద్దరుఎమ్మెల్యే జడ్‌పిచైర్మన్ మున్సిపల్ చైర్మన్‌లు వచ్చినా... పట్టుమని 50మంది రాకపాయే ఈ వేడుకకు నిదులను కెటాయించలేదా?

ప్రభాతవార్తప్రతినిధి,మహబూబాబాద్:

ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఎంతో ప్రతిష్మాతకంగా తీసుకుని అందుకు వివిదశాఖలకు కావాల్సినంత నిదులను కూడావిడుదల చేసింది. దాదాపు 100కోట్లను కెటాయించింది.అయితే ఫిష్ ఫుడ్ పెస్టివల్ ( చేపల పండుగను) శుక్రవారం జరిపారు.జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో ఈ చేపలపండుగ సందర్బంగా వేడుకను ఏర్పాటు చేసి ఈసభలో చేపలవల్ల లాబాలు ఎంతమంది అబ్ధిపొందారు అర్ధికంగా ఎంతమంది బలపడ్డారు. ప్రభుత్వం ఉచిత చాపలను ఏపచెరువులు జిల్లాలో ఎన్నిసంఘాలకు ఎన్నివేలమందికి అనే విషయాలను చెప్పడం కోసం మంత్రి సత్యవతి రాథోడ్ , మహబూబాబాబాద్ యంపి మాలోత్ కవిత ,మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ ,మహబూబాబాద్ జడ్‌పి చైర్మన్ అంగోత్‌బిందు,మున్సిపల్ చైర్మన్ పాల్వాయిరాంమోహన్ రెడ్డితో పాటు జడ్‌పిటిసిలు యంపిపిలు కౌన్సిలర్లు అ శాఖ అదికారులు అ సంఘం పాలకవర్గం దాదాపు 50మంది పైననే వేదికపై అశీనులైనారు.కాని వేదిక కిందమాత్రం జర్నలిస్టులు పోలీసులు,బిఆర్ఎస్ కార్యకర్తలలే కన్పించారు. జిల్లాలో 10వేలమంది మత్సకారులు





ఉండగా కనీసం 50మందిని కూడా ఈ వేడుకకు తీసుకురాలేదుఅంటే లోపం ఎక్కడ ఉంది.ఈపండుగకు ప్రభుత్వం నిదులను ఇవ్వని కారణంగానే జనంను తరలించలేకపోయ్యారా? అనేది ఒక ప్రశ్న, అయితే ఈ సంఘం ద్వారా బారిగా అబ్ధిపొందే నాయకులు అదికారులైనా చొరవ తీసుకుని కనీసం వాళ్లకుటుంబ సభ్యులైనా తీసుకునివస్తే వంద నుండి 200వందమందియైనా వేడుకలో కన్పించేవారు. వేదిక మందు ఖాళీకుర్చిలు కొన్నికుర్చీలలో జర్నలిస్టులు,మరికొన్ని కుర్చీలలో మంత్రి మ్మెల్యేలు జడ్‌పిచైర్మన్ మున్సిపల్ చెర్మన్‌లఅనుచురులు ఉన్నారు. ఒక వేళ్ల జర్నలిస్టులుప్రజాప్రతినిదుల అనుచరుల వేదికకు దూరంగా ఉంటే జనంలేకుండానే వేడుకలు వేదికపై నున్నవారే జరుపుకోవాల్సి ఉండేది. ఒకవిదంగా చెప్పుకోవాలి అంటే అసలు మత్సకారులు లేరనే చెప్పాలి, ఇది చూసిన నేతల ప్రసంగాలు కూడా నిరుత్సహపూరితంగానే సాగి వేదికపైననే తమ అసంతృప్తినే బాహటంగానే వ్యక్తపర్చారు. ఈ సందర్బంగా స్టాల్స్‌ను ఏర్పాటు చెయ్యగా ఈ స్టాల్స్‌ను మంత్రి ప్రారంబించారు.మృగశిర కార్తె ఇదేరోజు చేపలపండగ దీంతో అ వేడకలకువచ్చిన వారు ఉచితంగానే చేపలబోజనం పెడుతారు అనుకుంటే అలా జరగలేదు డబ్బులకు బోజనాలు ఏర్పాటు చేశారు చేపబిర్యానిచేపపులుసు కలిసి రూ.250రూపాయలకు అమ్మకాలు చెయ్యడంతో ప్రజలు తమ అసంతృప్తిని వ్యక్తం చేసి ఈ పాటి వేడుకలు ఎందుకు చేశారు అని ప్రశ్నించాడు.ఇదే సమయంలో ఓ కాంట్రాక్టర్ ముందుకు వచ్చి జర్నలిస్టులకు తన సొంత డబ్బులో చేపల బిర్యాని తిని పించాడు.చేపలపండుగకు ప్రభుత్వం ఎందుకు డబ్బులు కెటాయించలేదని జనం నుండి వస్తున్న విమర్శలు.



వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
భూపాలపల్లి టౌన్, కాళేశ్వరం,
మహదేవ్‌పుర్
జనగామ జిల్లా
జాఫర్‌ఘడ్, స్టేషన్‌ఘన్‌పూర్, తరిగొప్పుల,
దేవరుప్పల, నర్మెట, పాలకుర్తి రూరల్
మహబూబాబాద్ జిల్లా
తొర్రూరు టౌన్, దంతాలపల్లి, పెద్దవంగర
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364